నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 15, జూన్ 2024 | 16 పేజీలు

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



జిల్లా కలెక్టర్ హనుమంత కే.జెండగే

2లో...

# అధికారుల పాలనలో అవస్థలెన్నో






2లో..

- నిధుల కొరతతో ముందుకు సాగని పనులు
- పేరుకుపోతున్న సమస్యలు
- పెండింగ్ బిల్లులపై ఎదురుచూపులు
- గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు డిమాండ్

ప్రభాతవార్త, సూర్యాపేట: గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసి నాలుగు మాసాలు గడిచింది. అధికారుల పాలనలో గ్రామాలు ఉన్నాయి. శాసనసభ లోక్‌సభ ఎమ్మెల్సీ ఎన్నికలు వరుసగా జరిగాయి. ఒకదాని తర్వాత మరొక ఎన్నిక జరగడంతో ఒకవైపు అధికారులు, మరోవైపు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎన్నికల బిజీలో ఉండిపోయారు. ఈనెల 5వ తేదీ తర్వాత ఎన్నికల కోడ్ ముగియడంతో ఇప్పుడిప్పుడే అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పాలనపై ఫోకస్ పెట్టింది.

## ఎనిమిది నెలలుగా అందని వేతనాలు



2లో..

పెన్‌పహాడ్, 14జూన్, ప్రభాతవార్త: గ్రామాలలో పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీకి అందించే అరకొర వేతనాలు కూడా గత 8 నెలలుగా అందకపోవడంతో వారి కుటుంబ జీవనాలు అర్థాకలితో అలమటిస్తున్నాయి. మేజర్ గ్రామ పంచాయతీలకు 5 నుండి 7గురు వరకు, చిన్న గ్రామ పంచాయతీలకు ఇద్దరు నుండి ఐదుగురి వరకు ప్రతి గ్రామంలో పారిశుధ్య సేవలను అందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు సాకిరి బారెడు జీతాలు బెత్తెడుగా మారాయి.



- అర్థాకలితో అలమటిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది
- కుటుంబాలు గడవక అప్పుల పాలవుతున్న కార్మికులు
- ప్రభుత్వాలు మారినా తమ బతుకులు మారలేదని ఆవేదన
- నిధుల లేమితో వేతనాలు అదించలేని పంచాయతీ కార్యదర్శి
- గత 25 నెలలుగా విడుదల కాని స్టేట్ ఫైనాన్స్ నిధులు
- చాకిరి బారెడు.. వేతనాలు బెత్తెడు

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి
- బ్రాహ్మణ వెల్లెంల పాఠశాలను ఆదర్శంగా తీర్చుదిద్దుతా
- సొంత జిల్లాకు వరాలు కురిపించిన మంత్రి : కోమటిరెడ్డి




2లో...

నార్కట్‌పల్లి, జూన్ 14 ప్రభాతవార్త: మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో తరగతి గదులు, డైనింగ్ హాల్ వంటి అన్ని వసతులను 15 రోజులలో పూర్తి చేయించి జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ఆర్‌అండ్‌బి మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ హరిచందన, నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశంలతో కలిసి ప్రొ.జయశంకర్ బడి బాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

- డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



2లో...

ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లాలో మదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ మావేశ మందిరంలో మాదకద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యలపై జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులతో ఆయన సమావేశమై సీజనల్ వ్యాధుల ముందస్తు జాగ్రత్తలపై సమీక్షిస్తూ వర్షాకాలం మొదలైనందున అన్ని గ్రామాలలో నీటి నిలువలు ఏర్పడే అవకాశమున్నదని, దీనివలన దోమలు పెరిగి అనేక వ్యాధులకు కారణం అయ్యే అవకాశం ఉన్నందున దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డయేరియా రాకుండా కాచి చల్లార్చిన నీటిని తాగేలా అవగాహన కలిగించాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కాటు, కుక్క కాటు తదితర జబ్బులకు కావలసిన మందులను నిలువ ఉంచుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. గత మూడు సంవత్సరాలలో ఏవైన గ్రామాలలో ప్రత్యేక ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే ఆ గ్రామాలపై నిఘా పెట్టాలన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలంలో గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 20వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 1 నుంచి 19 సంవత్సరాలు వయస్సు వారికి ఆల్బెండైజర్ మాత్రలు వేయాలని,



అందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. పిల్లలో రక్తహీనత పోషకాహార లోపము నివారించడానికి ఇది దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పాపారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఉప జిల్లా వైద్యాధికార్లు డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోద, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ వంశీ, ఎండిఓలు, వైద్యాధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారుల పాలనలో అవస్థ లెన్నో

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామాల్లో మాత్రం అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో సమస్యలు ఎదుర్కొక తప్పడం లేదు. నిధుల లేమితో పనులు ముందుకు సాగడం లేదు. నిధులు లేకపోవడంతో అధికారులు కూడా పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది. ప్రజలకు ఎలా సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదు. ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుంది. పదవిలో ఉన్నప్పుడు సర్పంచులు చేపట్టిన పనులకు బిల్లులు రాకపోవడంతో నేటికీ ఎదురుచూస్తున్నారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. నేటికీ బిల్లు రాక నానా అవస్థలు పడుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్న పరిస్థితి నెలకొంది. ఎన్నికలు జరిగి కొత్త సర్పంచులు వస్తే తమ బిల్లుల పరిస్థితి ఏమిటని తాజా మాజీ సర్పంచులు వాపోతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 844, సూర్యాపేట జిల్లాలో 475, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ ఏడాది జనవరి 31న సర్పంచుల పదవీ కాలము ముగిసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 2 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. నిధుల కొరతతో అధికారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కటొక్కటిగా సమస్యలు మీద వచ్చి పడుతుండడంతో ఏమి చేయాలో పాలు పోవడం లేదు. మండల, డివిజన్ స్థాయిలలో గెజిటెడ్ ఉద్యోగులకు రెండు, మూడు గ్రామ పంచాయతీల బాధ్యతలు అప్పగించారు. అధికారులకు పని భారం అధికమైంది. సక్రమంగా గ్రామాలకు రావడంలేదని విమర్శలు కూడా వస్తున్నాయి. కొన్ని గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డారు. ముఖ్యంగా వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్నో చర్యలు చేపట్టారు. బోర్ల మరమ్మతులు, పైపులైన్ల లీకేజీ మరమ్మతులు చేపట్టారు. నీటి సమస్య ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. పారిశుధ్య కార్మికులకు వేతనాల చెల్లింపు, విద్యుత్ దీపాలు వెలిగేలా చూడటము, నెలవారీగా విద్యుత్ బకాయిలు చెల్లించడము తదితర పనుల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిమగ్నమయ్యారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడం మరింత భారమైనది. పారిశుధ్య కార్మికులకు గ్రామపంచాయతీల కార్యదర్శులు వేతనాలు చెల్లింపు సర్దుబాటు చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శులు కూడా అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేస్తున్నారు. ప్రత్యేక అధికారులు ఖర్చుల విషయంలో పట్టించుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు తీసుకోవాల్సి వస్తుంది. సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందని, ఒకవైపు ప్రత్యేక అధికారులు, మరోవైపు పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు. వరుస ఎన్నికలతో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ప్రభుత్వము భావిస్తూ కొంత సమయం తీసుకొని ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తుంది. గ్రామపంచాయతీలకు వచ్చే ఆదాయ వనరులు పనులకు సరిపోవడం లేదు. ఆస్తి పన్ను ద్వారా వచ్చే ఆదాయం పన్నుల రాబడికి మించి ఖర్చు ఉండడంతో మిగిలిన పరిస్థితి లేదు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. గడచిన ప్రభుత్వము తక్కువ మొత్తంలో నిధులు మంజూరు చేయడంతో పూర్తిస్థాయిలో పనులు చేపట్టలేకపోయారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ జనాభా ప్రకారం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మంజూరు చేస్తారు. నిబంధనల ప్రకారం 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయకపోవడంతో ఖాతాలోనే ఉండిపోయాయి. ఇక తాజా మాజీ సర్పంచుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు తాజా మాజీలు ఆశలు వదులుకున్నారు. గ్రామ పంచాయతీల సర్పంచుల ఎన్నికలు నిర్వహిస్తే తప్ప గ్రామాల్లో సమస్యలు యుద్ధ ప్రాతిపదికపై పరిష్కరించబడతాయి. లేనిపక్షంలో అధికారుల పాలనలో అవస్థలు పడక తప్పదు. రోజురోజుకు గ్రామాల్లో సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. వర్షాకాలం ప్రవేశించటంతో వర్షాలు కురుస్తున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ముఖ్యంగా పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టాలి. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో భాగంగా వర్షపు నీరు నిల్వ లేకుండా చూడటం, దోమల బెడద నివారంచడం తదితర పనులు చేయాల్సి ఉంది. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా తగిన సూచనలు, సలహాలు, సీజనల్ వ్యాధుల నివారణకై ఇవ్వనున్నారు. దేశ అభివృద్ధికి గ్రామాలు అబివృద్ధి చెందాలి. ఈ క్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగితేనే సమస్యలు పరిష్కారం కానున్నాయి.

# ఎనిమిది నెలలుగా అందని వేతనాలు

(మొదటి పేజీ తరువాయి..)

మండలంలోని 29 గ్రామాల్లో 110 మంది గ్రామ పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా, ఏ గ్రామంలో కూడా నెల నెలా వేతనాలు అందించక ప్రతి గ్రామంలో 8నుంచి 10 నెలల వరకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు కార్మికులు తమ గోడు వెల్లబుచ్చుకుంటున్నారు. అయినప్పటికీ ఈ నెల కాకపోతే మరో నెల తమ వేతనాలు ప్రభుత్వం అందిస్తుందేమోనన్న ఆశతో వారు సేవలను నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు. కూలిపనివారైనా రోజుకు 6నుంచి 8గంటలు కూలీ చేస్తే కూలీ వస్తుంది కానీ తాము పొద్దస్తమానం విధులు నిర్వహించినా వేతనాలు అందించకపోవడం ధారుణంగా ఉందని ఆంధోళన చెందుతున్నారు.ఆఖరికి తమకు దొరికిన చోటల్లా అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటూ పిల్లల చదువులకు నానా తంటాలు పడుతున్నారు.నెలకు కేవలం 9500 వేతనంతో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది ఆ వేతనం కూడా అందక పోవడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

అయితే గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులతోపాటు గ్రామాలకు వచ్చే రెవెన్యూ ఆదాయం ద్వారా గ్రామ పంచాయతీ కార్మికులకు మొదటి తారీఖునే వేతనాలు అందించాలని నిర్ణయించినప్పటికీ మాట ఇచ్చిన గత ప్రభుత్వంతోపాటు ఇప్పుడు కొనసాగుతున్న ప్రభుత్వంలో కూడా వారి వేతనాల కోసం నిధులు కేటాయించకపోవడం శోచనీయం.ప్రతి గ్రామంలో గ్రామ జనాభా ప్రకారం ఒక్కొక్కరికి 120 రూపాయల చొప్పున గ్రామపంచాయతీ ఖాతాలో వేయవలసి ఉండగా,25 నెలలుగా స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నిధులు గ్రామాలకు ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ ఖాతాలో జమ కాకపోవడంతో వేతనాలు ఎలా అందించాలో తెలియక గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.గ్రామ సర్పంచుల పాలన ముగిసినప్పటినుండి గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడం కోసం బయట అప్పులు తెచ్చి ఇబ్బందులపాలవుతున్నామని వారు వాపోతున్నారు.కేంద్ర ప్రభుత్వం మూడు నాలుగు నెలలకు ఒకసారి అందించే అరకొర నిధులతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్స్,విద్యుత్ బిల్లులకే సరిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా గ్రామపంచాయతీ పరిపాలన సర్పంచుల పదవికాలం ముగిసినప్పటి నుండే కాకుండా అందుకు ముందు నుండే పట్టించుకున్న నాధుడే లేక గ్రామాల పరిస్థితి దయనీయంగా మారింది. అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాల జీవనం త్రిశంకు స్వర్గంలా మారింది.గత రెండు సంవత్సరాలకు పైగా ఆగిన ఫైనాన్స్ కార్పోరేషన్ నిధులను వెంటనే విడుదల చేస్తే తప్ప గ్రామ పంచాయతీ సిబ్బంది వెతలు తీరేలా లేవని, ప్రభుత్వం నిధులు కేటాయించి తమ వేతనాలు అందించి తమ కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడాలని గ్రామ పంచాయతీ కార్మికులు కోరుతున్నారు.

### ఆగిన పెండింగ్ వేతనాలు వెంటనే అందించాలి: గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు రణపంగ వెంకటయ్య

ఆగిన గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలి.ఇప్పటికే వెట్టి చాకిరీలో మగ్గుతున్నప్పటికీ వేతనాలు అందుతాయని ఆశతో విధులు నిర్వహిస్తున్నాం.8 నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాం.వేతనాలు అందిస్తే తప్ప కుటుంబాలు గడిచే పరిస్థితులు లేవు.



# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి..)

చదువుకుంటేనే అభివద్ధి సాధ్యమని అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు.600 కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో మైలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని, అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.అందులో భాగంగా నల్లగొండ జిల్లాకు 50 కోట్ల రూపాయలు కేటాయించామని వెల్లడించారు.విద్యార్థులు పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించడానికి పూర్తి కృషి చేస్తే గమ్యాన్ని చేరుకోవడం కష్టం కాదని ఆయన అన్నారు.పాఠశాలలో నాణ్యమైన విద్యను పూర్తి ఎత్తున అందించడానికి త ్వరలోనే 13000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు.తన సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లెంల గ్రామాన్ని జిల్లాకే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, గ్రామంలో ఐదుల లక్షల వ్యయంతో ఇళ్ళను నిర్మించిఇస్తామని 70 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు లో మూడు నెలల్లో నీళ్ళు నింపి డిసెంబర్ కల్లా సాగు నీటిని అందిస్తామని తెలిపారు.బడిబాట క్యాక్రమంలో భాగంగా ఆయన చిన్నారుల చేత సామూహిక అక్షారాభ్యాసం చేయించి వారిని ఆశీర్వదించారు.మంత్రి కోమటిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా వెల్లెంల పాఠశాలను జిల్లాకే రోల్ మోడల్గా తీర్చిదిద్దడానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.నియోజకవర్గంలోని 50 పాఠశాలలకు విలువలతో కూడిన విద్యను అందించడానికి పూర్తి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టి పాఠశాలలకు మహర్దశ తీసుకువచ్చేందుకు మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, వాటికి అనుగుణంగా పనులను చేపట్టామని , మరో రెండు మూడు రోజుల్లో పనులను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.గతానికి భిన్నంగా పాఠశాలలు పున: ప్రారంభం కాగానే యూనిఫామ్స్‌తో పాటు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను కూడా అందించామని, రెండవ జత ఏకరూప దుస్తులను మరో 10 రోజుల్లో అందిస్తామని అన్నారు.అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలను అందజేశారు.పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ చందనా దీప్తి, డిఈఓ భిక్షపతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, మండల తహశిల్దార్ వెంకటేశ్వర్లు, ఎండిఓ కె.ఉమేశ్, ఎంఈఓ నరసింహ, బండ సాగర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, చిరుమిర్త యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ,స్థానిక నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

మాదక ద్రవ్యాల వినియోగం పట్ల కలిగే నష్టాలను యువతకు అవగాహన పరిచేందుకు విస్తృత ప్రచారం కల్పించి, సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాటానికి సంబంధిత అధికారులు అందరూ కృషి చెయాలన్నారు. జిల్లాలో ఉన్న విద్యాసంస్థల్లో విద్యార్థుల అలవాట్లను, నడవడిని పరిశీలించాలని మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని, అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తన అలవాట్లను గమనిస్తూ ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను తెలంగాణ సాంస్కృతిక సారథులు 12 మండలాలలో, పోలీస్ కళాబృందాలు 11 మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీనిలో మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం జూవైనల్ యాక్ట్‌పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులకు ఆశా, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు బృందాలుగా ఏర్పడి మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను ముందుగా తల్లిదండ్రులకు తెలపాలని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి 15 రోజులు మండల కేంద్రాలలో తరువాత మున్సిపాలిటీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిఆరు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. జిల్లాలోని చెక్ పోస్టల వద్ద వాహనానలు చెక్ చేయాలని, డ్రగ్స్ గంజాయి వంటి పదార్థాల రవాణాను అరికట్టటానికి ఆర్టిఐ అధికారులు, ఎక్సైజ్, పోలీసు అధికారులు అన్ని చెక్ పోస్టల వద్ద పటిష్టంగా చెక్ చేయాలి అన్నారు. పశువుల రవాణా నియంత్రించేందుకు చెక్ పోస్టల వద్ద పశు సంవర్ధక శాఖ అధికారులను నియమించాలని ఎస్పీ తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా దగ్గు మందులు, మత్తు నిచ్చే మందులను ఇవ్వకూడదని ఎస్పీ తెలిపారు. అన్ని పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు డ్రగ్స్, మాదకద్రవేయాల పట్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్పి సీఈఓ వివి అప్పారావు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిఎం అండ్ హెచ్ఓ కోటాచలం, ఆర్డివోలు సూర్యాపేట వేణుమాధవ్, కోదాడ సూర్యనారాయణ, సీ సెక్షన్ సూపరిడెంట్ శ్రీనివాసరాజు, డిపిఓ సురేష్ కుమార్, డిడబ్ల్యూఓ వెంకటరమణ, డిఈఓ అశోక్, డిఐఈఓ కృష్ణయ్య, ఆర్టీవో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం







: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికై పట్టణ పురవీధుల గుండా పర్యటించి పారిశుధ్యం, డ్రైనేజ్, రోడ్లు తదితర మౌళిక సదుపాయాలపై వివరాలను తెలుసుకున్నారు. రానున్న వర్షాకాలంలో పట్టణంలో ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా పెద్ద చెరువు కట్టను సందర్శించి అగులుపోయే ప్రాంత అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో అక్కడే సమీక్షించారు. అనంతరం పలు వార్డుల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజ్, పనులను సందర్శించి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ కాలువల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై అధికారులతో సమీక్షించా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం తనకు ఏ బాధ్యత అప్పగించినా పార్టీ నాయకులు, శ్రేణులను సమన్వయం చేస్తూ క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేస్తానన్నారు.భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని 2 లక్షల మెజార్టీతో భారీ విజయం సాధించి పెట్టిన ఈ ప్రాంత ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత మునుగోడు ఉప ఎన్నికల సమయంలో హడావుడిగా బడ్జెట్ లేకున్నా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారని, కానీ నిధుల లేమితో కాంట్రాక్టుల బిల్లులు మంజూరు కాని పరిస్థితిలో ఉంది. ప్రజలకు ఇచ్చిన మాటల ప్రకారం నిధులను సమీకరించి ప్రతి హామీని అమలు చేసేందుకు నిరంతరం ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకటరెడ్డి, ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, వైస్ ఎంపిపి శ్రీశైలం, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులున్నారు.

## దళిత సమ్మేళన సభను విజయవంతం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 14:**



ఈనెల 21వ తేదీన నల్లగొండలో నిర్వహించే ఉమ్మడి జిల్లా దళిత సమ్మేళన సభను విజయవంతం చేయాలని అసంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి, సాగర్ నియోకవర్గ అధ్యక్షులు లింగాల ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలో సమ్మేళన సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల నిరంతరం అభివృద్ధి కోసం ఈసంఘం వారిని చైతన్య పరిస్తూ ప్రభుత్వాలు అవర్గాల ప్రజలకు అందిచవల్సినమౌలిక వసతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి హక్కుల కోసం పోరాటాలు చేస్తుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను దళితుల్ల ఉండబడిన అన్ని వర్గాలకు అందేందుకు ప్రభుత్వాలు మేదావులు విద్యాధికారులు, ప్రజాప్రతినిధ/లు అందరూ కృషి చేయాలని కోరారు. ఈనెల 21న జరిగే సమ్మేళన సభకు దళితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అనుముల మండల కన్వీనర్ దుబ్బ కోటేష్, సుధాకర్, దుబ్బ రాములు, పగిడిమర్రి రామయ్య, గాలిమెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అవినీతిపై ఎమ్మెల్యేకు వినతి



**చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త** చౌటుప్పల్ చేనేత సహకార సంఘంలో పర్సన్ ఇంచార్జీ కందగట్ల బిక్షపతి గత 12 సం.రాలుగా పదవిలో కొన సాగుతూ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ సహకార సంఘంను నిర్వీర్యం చేశాడని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి సంఘం పారిశ్రామికవేత్తలు విన్న వించారు. వినతిపత్రం అందజేసిన వారిలో గోశిక రవి, గోశిక నర్సింహ, గోశిక స్వామి, కె.జనార్దన్, యాదగిరి తదితరులున్నారు.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మ కల్యాణ మహోత్సవం





**బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో గల పెద్దమ్మ ఆలయంలో వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం పెద్దమ్మ అమ్మవారి కల్యాణోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఒగ్గు కళాకారుల అమ్మవారి కల్యాణం నిర్వహించారు. గొలుసు తెంపుట, అగ్ని గుండాల కార్యక్రమం అందర్నీ ఆకర్శించాయి. వారిషికోత్సవం సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాస్ ముదిరాజ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్‌లు కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పంజాల రామాంజనేయులుగౌడ ,మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నర్సింహులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్నాల ఉర్మిల దేవి ప్రభాకర్‌రావుల జ్ఞాపకార్థం పట్నాల అక్షిత విజయ్ సింహరావులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ అరిగె వెంకటేశం, ఉపాధ్యక్షులు పెంటబోయిన రాము, కనకబోయిన నాగరాజు, కుల పెద్దలు పొన్న మహేష్, పెంటబోయిన నరసింహ, మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ భువనగిరి బలాయ్య, కనకబోయిన గోపాల్, ఆరుముళ్ల యాదగిరి, పెంటబోయిన పెంటయ్య, ఆరుముళ్ల జహంగీర్, పొన్న శ్రీనివాస్, పెంటబోయిన వేణు, బాషబోయిన రమేష్, భునవగిరి రాము, నవీన్, యాదయ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్యబట్టు

**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 14 ప్రభాతవార్త**





యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గిరిజన పాఠశాల, మోడల్ స్కూల్‌లను రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్(ఎస్‌పిడి) మలయ్య బట్టు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులును అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు జరుగుతున్న వాటిపై పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు.డిజిటల్ వెర్నింగ్ కోసం ఏర్పాటు చేసిన టీవీలను సందర్శించి పరిశీలించారు. విద్యుత్, టాయిలెట్స్, తరగతి గదులు తదితరులను పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలతలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శివకుమార్, ఎఇ కెజిబివి స్పెషల్ ఆఫీసర్ శివరంజనీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆశీర్వాదం, శ్రావణ్, లింగస్వామి, వెంకటేశం తదితరులున్నారు.

## నమిలలో బడి బాట ర్యాలీ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలంలోని నమిల గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ సెంటర్ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని తల్లులు, కిషోర్ బాలికలు, పిల్లలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బడిబాటను ఉద్దేశించి పార్వతి మాట్లాడుతూ.. తల్లులకు బడి ఈడు పిల్లలందరికీ తప్పనిసరిగా బడికి పంపించాలని, గ్రామంలో ఎక్కడ కూడా బడిలో నమోదు కాని పిల్లలు ఉండకూడదని వారికి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పద్మ, శోభారాణి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-II-ADDL. DISTRICT JUDGE: R.R. DISTGRICT. AT: L. B. NAGAR.**

**MVOP. No. 06 OF 2023**

Between:

**Bibha Kumari & Others**

**...PETITIONER/S**

AND

**Rabindranath Kumari & others**

**...RESPONDENTS**

**1. Rabindranath Sanki,**
S/o. Achintya Sanki,
Aged 35 years, Occ: Business,
R/o. H. No.2-194, Rama Lingala Pally, BommalaramaramVill & Mdl, Yadadri District, Telangana State. 508 128. **...RESPONDENTS**

**NOTICE**

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1) for compensation for Rs.15,00,000/- and the same is posted for your appearance on 18-06-2024. You are advised to appear on 18-06-2024 at 10.30 A.M. before the said court either in person or through an Advocate failing which, the case will be decided Ex-party.


(BY THE ORDER OF THE COURT)

**J. THIRUPATHI REDDY**
**Advocate**
H.No.1-9-260, Opp. Govt. Primary School, Kushaiguda Bus stop, Hyderabad-62. 9866 53 8586

# విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ఏఈకి వినతి

మునగాల ప్రభాతవార్త:

మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామంలోని దళితవాడలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం స్థానిక గ్రామస్తులు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్తు శాఖ కార్యాలయం నందు ఏఈ వికాస్‌కు కాలనీ నందు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారం చూపాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సోమపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తమ కాలనీ నందు గృహ అవసరాల కోసం వినియోగించే విద్యుత్తు కలెక్షన్‌కు ప్రత్యేక లైను వేయకుండా ఎన్నో ఏళ్ల నుండి రైతుల పంట పొలాలకు వినియోగించే లైన్ నుండే విద్యుత్ సరఫరా జరుగుతుందని, తద్వారా తీవ్రమైన గాలి దుమారం వర్షాలు వచ్చినప్పుడు పంట పొలాల వద్ద విద్యుత్తు లైనులకు చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ వైర్లు తెగి అంతరాయం కలిగితే తమ కాలనీ మొత్తం చీకట్లు అలుముకుంటున్నాయని, నిన్న కురిసిన వర్షంవల్ల రాత్రి మొత్తం కాలనీ ప్రజలు కరెంటు సరఫరా లేకపోవడంతో చీకట్లోనే ఉండవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తమ కాలనీలోని కొన్ని వీధులకు సరఫరా అవుతున్న



విద్యుత్తును రైతుల పంట పొలాల విద్యుత్తు లైను నుండి వేరుచేసి రెండు కుండ ట్రాన్స్ఫార్మర్లు, ఐదు కరెంటు స్తంభాలు మంజూరు చేసి శాశ్వతంగా తమ కాలనీకి ప్రత్యేక కరెంటు లైను పునరుద్ధరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఏఈ వికాస్ మాట్లాడుతూ.. త్వరితగతిన సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నందిపాటి శేఖర్, పోకల వెంకన్న, పోకల గామయ్య, సోమపంగు వెంకన్న, ఎస్.వెంకటేశ్వర్లు, అంబేద్కర్, కాంపాటి ప్రశాంత్, పిడమర్తి ప్రశాంత్, పిడమర్తి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమిస్తే చర్యలు

కోదాడ ప్రభాతవార్త:



పట్టణంలో చిరు వ్యాపారులు ఫుట్ పాత్‌ను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ప్రధాన రహదారి పక్కన చిరు వ్యాపారుల ఫుట్ పాత్ ఆక్రమణలను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫుట్ పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం, హోంగార్డు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంలో ఆరు పాడి గేదెలు మృతి

-కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న గేదె యజమానులు
-ప్రభుత్వమే ఆదుకోవాలంటూ వేడుకోలు



**అనంతగిరి ప్రభాతవార్త:** విద్యుదాఘాతంలో 6 గేదెల మృతి చెందిన సంఘటన అనంతగిరి మండలం, కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, యజమానులు, తెలిపిన వివరాల ప్రకారం... గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలోకి వాడకొప్పుల పూర్ణయ్య 3 గేదెలు, వాడ కొప్పుల చిన్న రోశయ్య ఒక గేదె, వంక నరసింహారావు ఒక గేదె, బట్టు బాబురావు ఒక గేదె మేత మేసేందుకు వెళ్లాయి. గురువారం సాయంత్రం తీవ్రమైన గాలి దుమారానికి విద్యుత్ తీగ తెగి పడటంతో ఆ తీగకు తగిలి మృతి చెందినట్లుగా తెలిపారు. సుమారు రూ.4లక్షల నష్టం వాటిల్లిందని గేదె యజమానులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని వేడుకున్నారు.

# మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 14 ప్రభాతవార్త



మహిళా మత ్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గంను శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మంగలిపెల్లి భవానీ, ఉపాధ్యక్షులుగా గంగనబోయిన సత్తమ్మ, కార్యవర్గ సభ్యులుగా రాసమల్ల గంగమ్మ, పూస దీప, చెరుక గాలమ్మ, సారమల్ల సైదమ్మ, గంగనబోయిన మాధవి, చెరుకు సత్తమ్మలు ఎన్నికయ్యారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామంలో ఆధునిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం బడి పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్స్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, సింగల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడి , మాజీ సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు తదితరులున్నారు.



కోదాడ వార్త



# మిషన్ భగీరథ సర్వే

నడిగూడెం,జూన్14,ప్రభాతవార్త :



మండలంలోని చెన్నకేశవాపురం, వేణుగోపాలాపురం, కరివిరాల, సిరిపురం, నడిగూడెం గ్రామాల్లో శుక్రవారం మిషన్ భగీరథపై అధికారులు సర్వే నిర్వహించారు. నీరు సక్రమంగా సరఫరా అవుతుందా .. అని అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాకు ఏర్పాటు చేసిన ట్యాపులను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, పశువైద్యాధికారులు ఎం.రవికుమార్, అఖిల, పంచాయతీకార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

# జాతరకు ఏర్పాట్లు పూర్తి

నడిగూడెం,జూన్14,ప్రభాతవార్త :



మండలంలోని రామాపురం గ్రామంలో ఈ నెల 15,16 తేదీలలో రెండు రోజుల పాటు బంగారు మైసమ్మ, ఎల్లమ్మ, జాతరకు నిర్వహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ జాతరతో సుమారు 2వేల మంది భక్తులు హాజరు కానున్నందున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ అధ్యక్షులు రాంబాబు, కోశాధికారి శ్యామ్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకోనున్నట్లు పేర్కొన్నారు. జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి గావించారు.

# నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం

నడిగూడెం,జూన్14,ప్రభాతవార్త :



నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని సేంద్రియ వ్యవసాయ నిపుణుడు ఎం.గోపయ్య అన్నారు. శుక్రవారం సిరిపురం రైతు వేదికలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో మల్లెల రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల సభ్యులకు సేంద్రియ వ్యవసాయంపై నిర్వహించిన అవగాహణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేలలో సారం పెరగాలంటే పచ్చిరొట్ట పంటలు సాగు చేయాలని తెలిపారు. పశువుల పెంట, చెరువు మట్టి వాడాలన్నారు. జీవామృతం, గణజీవామృతం ఉపయోగించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ నెల 16న ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జెక్కేపల్లి గ్రామంలో ప్రకృతి రైతు శిక్షణ శిభిరం నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం నిండు ప్రాణాన్ని కాపాడుతుంది - ఎమ్మెల్యే వేముల

నార్కట్‌పల్లి, జూన్ 14 ప్రభాతవార్త

అన్నదానం ఆకలిని తీరుస్తుంది, విద్యాదానం జీవితాన్ని ఇస్తుంది కానీ రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని, అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. సమాజంలో యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడానికి అవగాహన కల్పించి మరిన్ని ప్రాణాలు కాపాడేందుకు కృషి చేస్తున్న ఆపదా బ్రాంధవ ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించి వారి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు.గత ఐదు సంవత్సరాలుగా ఎంతో మందికి రక్తదానం మరియు సోషల్ సర్వీస్ చేస్తూ ముందుకు సాగుతున్నటువంటి ఫౌండేషన్ సేవలను ఆయన కొనియాడారు.శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన వారిని ఆయన శాలువాలతో సన్మానించి వారిని అభినందించారు.ఫౌండేషన్ లోగో ను ఆవిష్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఫౌండేషన్ ద్వారా యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు పంజాల శశికుమార్, ఉపాధ్యక్షుడు



పొట్టపంగి గణేష్, చెర్వుగట్టు మాజీ ధర్మకర్త గద్దం పశుపతి, ఉగ్గపల్లి ఆంజనేయులు, ఎద్దులపూరి కృష్ణ, మాజీ ఎంపిటీసి , కార్యదర్శి స్వప్న, రామోజు శ్రీకాంత్, అరుణ్, దూదిమెట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రాభివృద్ధిపై సమీక్ష

..చండూరు పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు,14జూన్,(ప్రభాతవార్త):



చండూరు పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి సమీక్షలో భాగంగా శుక్రవారం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



అధికారులతో కలిసి చండూరు పట్టణంలోని వార్డులలో పర్యటించారు.ఈ సందర్భంగా పలు వార్డులలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు,డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.పనుల పట్ల అలసత్వం వహించవద్దని,నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటరమణయాదవ్, పట్టణ అద్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్థులకు జరిమానా

హాలియా, ప్రభాతవార్త, జూన్ 14:



నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును అక్రమించిన వ్యాపారస్తులకు జరిమానాతో చర్యలు ఉంటాయని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ ఎమ్‌డీ మున్వర్‌అలీ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని అంగడిబజార్‌లో తనిఖీలు నిర్వహించి రోడ్డు అక్రమించి వ్యాపారాలు నిర్వహించే వారికి 5,500 రూపాయల జరిమానాను విధించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు కలిగిస్తూ రోడ్డును అక్రమించి వ్యాపారాలు నిర్వహించే వారికి జరిమానాలు తప్పవని వారు హెచ్చరించారు. అయన వెంట హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, మున్సిపాలిటీ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# అక్రమ ఇసుక దందాను అరికట్టాలి-సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండలం వివిధ గ్రామాలలో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా దందాను వెంటనే అధికారులు అరికట్టాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలోని శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్, వెల్డి, వేగురుపల్లి, ఊటూర్ గ్రామాల మానేరు వాగులో నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక దందా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి కొందరు దుండగులు గండి కొడుతున్నారని దీన్ని వెంటనే పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు సమన్వయంతో నిఘా పెట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం యొక్క అలసత్వం కారణంగా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఇసుకను కొద్దిమంది అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా ఇష్టానుసారంగా ఇసుక దందా కొనసాగిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రోడ్ల వెంట సామాన్య ప్రజలు తిరగడానికి వీలు లేకుండా ఫిట్నెస్ లేని బండ్లతో రాత్రి, పగలు ఇసుక అక్రమంగా అమ్ముకుంటుంటే అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని రైతుభరోసాను వర్షాకాల సీజన్‌ప్రారంభమైనప్పటికీ హామీ నెరవేర్చలేదని, వెంటనే రైతుభరోసా అమలు చేయాలని, గ్రామజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సంబంధించి క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఉన్నాయని సర్వర్ డౌన్ పేరుతోటి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ జీరో బిల్లులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆగస్టులో అమలు చేస్తానన్న రైతురుణమాఫీ వెంటనే అమలు చేసి కొత్తంగా బ్యాంకులో 18శాతం నిధులను రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో చెరువులలో అక్రమంగా తరలిస్తున్న మట్టిని అరికట్టడంలో అధికార యంత్రాంగం జాప్యం చేస్తుందని అన్నారు. ఈసమస్యలు వెంటనే పరిష్కరించకుంటే ప్రజలు ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్, మండల కమిటీ సభ్యుడు రాయికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా

చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు రెవిన్యూ పరిధిలో ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న తూర్పుగూడెం, మందోళ్లగూడెం, సింగరాయిచెర్వు, లింగారెడ్డిగూడెం గ్రామాల రైతులకు చెందిన భూములు వారసత్వంగా వస్తున్న వాటిని ట్రిపుల్ ఆర్‌లోకి తీసుకుటుందని, దీంతో రైతుల జీవనోపాధి పూర్తిగా కోల్పోయే ప్రమాదముందని తమ భూములను ట్రిపుల్ ఆర్‌కు ఇవ్వలేమని డిమాండ్ చేస్తూ ఆయా గ్రామాల రైతులు శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, చీరిక సంజీవరెడ్డి, బోరెం ప్రకాష్‌రెడ్డి, బోరెం శ్రీనివాస్‌రెడ్డి, జంగారెడ్డి, పద్మారెడ్డి, ఎం .కష్టారెడ్డి, రాకేష్, శంకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులున్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కిరణ్ జన్మదిన వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామానికి చెందిన ఆలేరు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బిసా కిరణ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కిరణ్ అభిమానులు స్థానిక ప్రభుత్వ హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. తన రాజకీయ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరవు సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# లాసెట్ రాష్ట్ర స్థాయి 1060వ ర్యాంక్ సాధించిన కళాణి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన దాసరి కళ్యాణి లాసెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 1060వ ర్యాంకు సాధించింది. ఊటూర్ గ్రామానికి చెందిన దాసరి అంజయ్య (జర్నలిస్టు) కూతురు కళ్యాణి చిన్నతనంలో నుండి చదువులో ముందుండే దన్నారు. తండ్రి అంజయ్య, సోదరుడు ప్రశాంత్(కానిస్టేబుల్)వారి ప్రోత్సహంతో ఎలాంటి కోచింగ్ లేకుండా కళ్యాణి రాష్ట్రస్థాయిలో 1060వ ర్యాంకు సాధించింది. కళ్యాణి ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ వరకు పోచంపల్లిలోని ఆదర్శ పాఠశాల,కళాశాలలో చదువు పూర్తి చేసుకొని న్యాయశాస్త్రం పట్ల మక్కువతో తండ్రి ఆశయం కోసం వెంటనే లాసెట్ రాయడం జరిగింది. నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబరిచిన దాసరి కళ్యాణిని గ్రామస్తులు, కళాశాల యాజమాన్యం, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# మైనర్లకు వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్‌లు

**-ప్రమాదాలకు కారకులు**
**-ఠాణా నుంచి కదలని పోలీసులు**
**-నెంబర్ లేని వాహనాలే అనేకం**

పరకాల-ప్రభాతవార్త:



పరకాల పట్టణంలో నెంబర్‌లేని వాహనాలే అధికం.అందులో 75శాతం వాహనాలను డ్రైవింగ్ చేసేది మైనర్లే.వాళ్లు అతివేగంతో రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారు.కొన్ని సంఘటనల్లో అదుపు తప్పి పడిపోయి తమ ప్రమాదాలకు తామే కారకులవుతున్నారు. ర్యాష్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రక్కన వెళ్తున్న వారిని లేదా నిలబడిన వారి మీద నుంచి నడుపుతూ ఆక్సిడెంట్‌కు బాధ్యులవుతున్నారు.మైనార్టీ తీరని వారికి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని నిషేధాజ్ఞలు ఉన్న ఇక్కడ అమలు చేసే వారు లేరు.మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే రూ.25వేల జరిమానా, జైలు శిక్ష ఉంటుందని తల్లిదండ్రులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. అయినా పరకాలలో కూరగాయల మార్కెట్‌కు వెళ్లడానికి మైనర్‌లే వాహనాలను నడుపు తున్నారు. అలాగే పాఠశాలలో చదివే పిల్లలను తీసుకువెళ్లడం, తీసుకురావడానికి మైనర్‌లే. అలాగే ఉద్యోగాలకు వెళ్లే వారిని బస్ స్టేషన్ వరకు చేర్చడానికి మైనర్‌లే వాహనాలు నడుపుతున్నారు.ఇంత తతంగం జరుగుతున్నా పనిచేయని సీసీ కెమెరాలు ముందు ఏసి గదుల్లో ఫిదా తీరుతూ ఉండడం వారి విధి నిర్వహణ. పరకాలలో అనునిత్యం రహదారులన్నీ రద్దీగా ఉంటాయి.ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ ఉండదు. అంత రద్దీలోనూ మైనర్‌లు తమ వాహనాలను అతివేగంతో నడపడం గమనార్హం.అయినా ఇదంతా పోలీసులకు అసలు పట్టదు.ప్రధాన రోడ్డుపై వేళ్లే క్రమంలో పలుపురు మైనర్ బాలురులు తమ ద్విచక్ర వాహనాలను అతి వేగంగా పెద్ద శబ్దాలతో నడుపుతూ బాలికలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్న వారి ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ద్విచక్ర వాహనాలను అందించ దమేంటని పలువురు చూపరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైనర్లు ద్విచక్ర వాహనం నడపటం చట్టరీత్యా నేరమైన సంబంధిత అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడం వల్లే అతి వేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థినిలను భయాందోళనకు గురి చేస్తు న్నారని, ఇప్పటికైన సంబంధిత అధికారులు అతి వేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థినిలను భయందోళనకు గురి చేస్తున్న మైనర్లపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థినిల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.



**ఠాణా ముందే ఆక్సిడెంట్...**

పరకాల పోలీస్ స్టేషన్ ముందే శుక్రవారం ఉదయం ఆక్సిడెంట్ జరిగింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెలుపూర్ గ్రామానికి చెందిన హర్షిత్ రావును హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో చేర్పించి తిరిగి తన తల్లితో కలిసి వెళుతున్న క్రమంలో పెన్నుల కోసం పరకాల పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న ఒక బుక్స్ సెంటర్‌లో కొనుగోలు చేసేందుకు రోడ్డు దాటుతున్న క్రమంలో బాలుడిని ద్విచక్ర వాహనం నడుపుతున్న మైనర్ ఢీ కొట్టి పరార య్యాడు.ఆ ద్విచక్ర వాహనానికి నెంబర్ లేకపోవడం గమనార్హం. అక్కడ ఉన్న కొందరు వెంబడించినప్పటికీ ర్యాష్ డ్రైవింగ్‌తో తప్పించుకు పోయాడు.ఈ సంఘటనలో ఆ బాలుడి కాలు చేయి విరిగింది.తలకు తీవ్ర గాయం అయింది.స్థానికులు అతని బంధువులు వెంటనే చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# వర్షం కోసం రైతన్నల ఎదురు చూపులు..

పరకాల-ప్రభాతవార్త:



ఈ నెల 8న మృగశిర కార్తె ప్రారంభం అయి 8రోజులు అయిన పరకాల డివిజన్ పరిధిలో వర్షం కురియక వాన రాక రావాలా వద్దా అన్నట్టు దోబుచులాడుతుంది.ఇప్పటికే రైతాంగం తమ పొలాలను దున్ని విత్తనాలు వేసేందుకు సిద్ధం చేసుకోగా ఇప్పటి వరకు ఏ ఒక్క భారీ వర్షం కురియని కారణంగా రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జూన్ మొదటి వారంలో కురియాల్సిన వర్షాలు 2వ వారం దాటిన ఇప్పటికీ కురియక పోవడం పట్ల రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది.వర్షాకాలం ఆరంభంలో ఉరుములు మెరుపులతో వర్షం దంచి కొట్టాల్సింది పోయి అందుకు విరుద్ధంగా మబ్బులు కమ్ముకోవటం అనంతరం ఎండ రావటం సాధారణంగా మారింది. తమ తమ పొలాలను దున్ని విత్తనాలు వేసేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రకృతి సహకరించపోవటంతో రైతన్న ముఖాలలో నిరాశ కనిపిస్తుంది.వాతావరణ శాఖ గత 3 రోజులుగా వర్షాలు కురుస్తాయని ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క వర్షం కురియలేదు.

# ఈజీఎస్ బిల్లుల చెల్లింపులో జరిగిన అక్రమాలపై డిఆర్‌డిఓ దర్యాప్తు...

చిట్యాల, ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట గ్రామంలో గతంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పలు అవినీతి అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఇటీవల ఎంపీడీవో జయశ్రీ కి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గ్రామంలో జరిగిన బిల్లుల చెల్లింపు అక్రమాలపై విచారణ జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఆర్‌డిఓ నరేష్ గ్రామానికి చేరుకొని బిల్లుల చెల్లింపులో జరిగిన అవినీతి అక్రమాలపై గ్రామపంచాయితీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుల నుండి వాంగ్మూలాన్ని సేకరించారు. ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లకుండా కొంతమంది భూస్వాములకు, ఐటీ ఉద్యోగులకు, పట్టణాల్లో ఉండే ఉద్యోగులకు ఉపాధి హామీ పథకంలో డబ్బులు చెల్లించారని కొంత మంది గ్రామస్తులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే, గ్రామస్తుల ఫిర్యాదు బిల్లులు చెల్లింపులో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరి డిఆర్‌డిఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, ఏపివో అలీమ్, గ్రామస్తులు ఉన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, ప్రభాతవార్త



స్థానిక నర్సంపేట జిల్లా ప్రజాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతరావు ప్రభుత్వం 2023 డిసెంబర్లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో 8వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత పొందిన ఇద్దరు బాలికలు మేరీ హెప్సిబా పోలు దాసరి సిరివెన్నెలను మెమొంట పుష్పగుచ్ఛాలతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమక్షంలో అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షలో గత 2023 డిసెంబర్లో నర్సంపేట మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అన్లైన్ ద్వారా పరీక్షలో అర్హులై ఉత్తీర్ణత భాగంలో మా బాలికల పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినీలు ఉత్తీర్ణత పొందినందుకు అభినందిస్తు సహ కరించిన ఉపాధ్యాయులను ప్రోత్సహించారు. ఇలాంటి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి నెల 1000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12వేల చొప్పున ఇంటర్మీడియట్ చదువుల వరకు స్కాలర్షిప్ రూపంలో ఎస్‌బిఐ బ్యాంకు ద్వారా విద్యార్థుల అకౌంట్లోకి నేరుగా ప్రభుత్వం పంపించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పోడెం కాంతరావు, వి.అరుణకుమారి, రాజేషన, శౌరి అసంతీన, రాణి, సురేష్‌కుమార్, రాజమౌళి, రాధిక, రమేష్, స్వరూప, సుజాత, రవి, రవీందర్, రవీందర్‌రెడ్డి, భాస్కర్, పీడీ స్వామి, సుమన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కన్నయ్యలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ఐనవోలు,జూన్14,ప్రభాతవార్త

కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.శుక్రవారం మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు,దుస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై దుస్తువులు, పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో మాత్రమే అర్హత,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్న విషయాన్ని ప్రజలకు నచ్చజెప్పి పిల్లలను ప్రభుత్వ బడిబాట పట్టించే బాధ్యతను ఉపాధ్యాయులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం కృష్ణమూర్తి,సెర్ప్ ఏపిఎం చీకటి రాజ్‌కుమార్,ఐనవోలు క్లస్టర్ కో ఆర్డినేటర్ టి.ప్రశాంత్,పంచాయితీ కార్యదర్శి నిర్మల్‌కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుండెపు సుభద్రా,స్వర్ణలత,మాజీ సర్పంచ్ కంజర్ల రమేష్,మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్,గ్రామ పార్టీ అధ్యక్షులు పైండ్ల సంపత్,మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధుగౌడ్,సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

దుగ్గొండి, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ గుండెపోటుతో శుక్రవారం మృతిచెందారు. ప్రార్థీవ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ పనులపై విచారణ జరిపించాలి



*చిట్యాల రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో మిషన్ భగీరథ పథకంలో మంచినీటి సరఫరాకుగానూ చేపట్టిన నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆ గ్రామంలో జరిగిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి సిద్దవీర సోమయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌నాయకులు మాట్లాడుతూ ఉరుమడల్ల గ్రామంలోని అన్ని వార్డులో పూర్తి స్థాయిలో మిషన్ భగీరథ పథకంలో నీటి సరఫరాకు గానూ నిర్మాణ పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డుల్లో నమోదు చేవారని ఆరోపించారు. ఈ పథకంలో అక్రమంలో చోటే చేసుకున్నాయని వారు పేర్కొన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో ఇంటింటికి మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందటం లేదని వారు వాపోయారు. వెంటనే మిషన్ భగీరథ పథకంలో జరిగిన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలపై తగిన విచారణ చేపట్టి చర్యలుతీసుకోవాలని అధికారులను కోరారు. వినతి పత్రాన్ని అందజేసి వారిలో ఆ పార్టీ జిల్లా నాయకులు కోనేటి యాదగిరి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు సైదులు, నాయకులు పల్లపు బుద్ధుడు, పట్లజనార్ధన్, కురుపటి లింగయ్య, బొడ్డు శ్రీను, జనపాల శ్రీను, పాకాల దినేష్, మేడబోయిన శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, గుత్తా రవీందర్ రెడ్డి, రూపాని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ శాస్త్రంలో వెంకటేశ్వర్లకు డాక్టరేట్

*చిట్యాల రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన కొంపెల్లి కైలాసం పార్వతమ్మ దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్రంలో చేసిన పరిశోధకులకు గాను శుక్రవారం డాక్టరేట్‌ను ప్రకటించారు. ఆయన గ్రంథాలయ శాస్త్ర విభాగంలోని డాక్టర్ దామోదర్ గౌడ్ పర్యవేక్షణలో యూస్ ఆఫ్ లైబరీ రిసోర్సెస్ అండ్ సర్వీసెస్ ఇన్ అగ్రికల్చరల్ రిసెర్చ్ ఇన్సిట్యూషన్ ఇన్ తెలంగాణ అనే అంశంపై చేసిన పరిశోధకులకు గాను డాక్టరేట్‌ను యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. గ్రంథాలయ శాస్త్రంలో నేషనల్ ఎలిజిబిలిటీ బెస్ట్ ఉత్తీర్ణులయ్యారు. ప్రస్తుతం ఆయన గురుకుల పాఠశాలలో గ్రంథపాలకునిగా



విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాస్త్ర సీనియర్ అధ్యాపకులు ఆచార్య విశ్వ మోహన్, లక్ష్మణ్‌రావు, సుదర్శన్‌రావు, వివేకవర్ధన్, యాదగిరి చక్రవర్తి, పవన్ కుమార్, రామ్‌చందర్, రవికుమార్ గౌడ్ చౌగోని తదితరులు వెంకటేశ్వర్లను అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాటాడుతూ పిహెచ్‌డి చేయడానికి సహకరించిన అధ్యాపక వర్గానికి, బంధుమిత్రులకు, కుటుంబ సభ్యులు కొంపల్లి పార్వతమ్మ, స్వర్ణలత, జగన్మోహన్, ప్రియాంకలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసి కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

పల్లా నరసింహారెడ్డి

*దేవరకొండ, జూన్ 14, ప్రభాతవార్త:*

ఆర్టీసి కార్మికుల హక్కుల కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతర పోరాటం సాగిస్తూనే ఉంటుందని సిసిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరకొండ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. యూనియన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో స్థానిక బస్ డిపో వద్ద శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎన్నో ఆశలతో సకల జనుల సమ్మెలో పాల్గొని అగ్ర భాగాన పోరాడిన ఆర్టీసి కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక సంఘాలు పెట్టుకొని కార్మికుల హక్కులు కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఆర్టీసిని బలోపేతం చేయాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా




దేవేందర్‌రెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎండి మైనోద్దీన్, డివి నారాయణ, యాదయ్య, పాండు రంగాచారి, విజయ్‌రెడ్డి, జానీ, మన్సూర్, నయీమ్, పల్లా రంగారెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, వెంకట్‌రాములు, కృష్ణారెడ్డి, రాజ మల్లయ్య, మల్లేశం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృది చేసేందుకు కృషి : ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త*

బీబీనగర్ పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువును సందర్శించి ఇటీవల అలుగు వద్ద బుంగ ఏర్పడి చెరువులోకి నీరు పెద్ద ఎత్తున వృదాగా పోవడంతో దాని మరమ్మత్తులకు గాను చర్యలు చేపట్టేందుకు అధికారులను అదే శించారు. హెచ్‌ఎండిఎ అధికారులతో



సమీక్ష నిర్వహించి బీబీనగర్ చెరువును పర్యాటక స్థలంగా రూపుద్దిదేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పంజాల రామాంజనేయులుగౌడ్, ఎంపిటిసిలు గోళి నరేందర్‌రెడ్డి, టంటం రఘు, నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పంజాల పెంటయ్య, గడ్డం బాల్‌రెడ్డి, నారగోని మహేష్, పంజాల వెంకటేశం తదితరులున్నారు.

## జీహెచ్‌ఎంలుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు

*చిట్యాల రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల్లో పనిచేస్తున్న పది మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు జీహెచ్‌ఎం గెజిటెడన హెడ్మాస్టర్‌లుగా పదోన్నతి పొంది విధుల్లో చేశారు. జీహెచ్‌ఎంలు పదోన్నతిని పొందిన వారిలో వివిధ పాఠశాల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేసిన యానాల నర్సిరెడ్డి, జి. శేఖర్‌రెడ్డి, కత్తుల ఉదయ, శేపూరి నర్సింహా, కాలం అరుణకుమారి, బుగ్గోజు రామిలింగాచారి, పగిడిపాటి నర్సింహా, శంకుతల, దాసోజు, జ్ఞానేశ్వరచారి, రావుల వెంకట్‌రెడ్డిలు, గెజిటెడ్ హెడ్‌మాస్టర్లుగా పదోన్నతిని పొందారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులంతా గురువారం రోజునే తమకు కేటాయించిన వివిధ ప్రాంతాల్లోని ఆయా పాఠశాల్లో విధుల్లో చేరారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను చిట్యాల మండలంఓని పలువురు ఉపాధ్యాయులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.




## సర్వేను పరిశీలించిన అధికారులు

*చిట్యాల రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని గుడ్రాంపల్లి సుంకెనపల్లి ఏపూరు గ్రామాల్ల ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న కుటుంబాల సర్వేను శుక్రవారం హెచ్‌ఓడీ ప్రత్యేక మానిటరింగ్ అధికారుల బృందం సభ్యులు పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన సర్వే వివరాలను బృందం సభ్యులు అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎఫ్ శాఖలోని కుటుంబాల సంఖ్య, గ్రామ హెల్త్ రిజిస్టర్లలో నమోదైన కుటుంబాల సంఖ్యల మధ్య వ్యత్యాలను తొలగించిసరి చేయాలని బృందం సభ్యులు ఐసీడీఎస్ సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యకమ్రంలో డిడబ్ల్యూ సక్కుబాయి కవిత, ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్‌వైజర్లు రోజా, పారిజాత, డీసీ సతీష్, కోఆర్డినేటర్ మల్లారెడ్డి, అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బడుగుల నరేందర్ యాదవ్

*కేతేపల్లి, జూన్14, ప్రభాతవార్త:*



భీమవరం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ అధ్యక్షుడు షబీర్ తన స్వగ్రామం నందు వారి పిల్లలకు హాకీక ఫంక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బడుగుల నరేందర్ యాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొల్ల అనిల్‌యాదవ్, మల్లు సురేష్, జిల్లా యాదగిరి, చిమ్మట రాజు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన శ్వేతకు ఘన సన్మానం

*చిట్యాల రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన మిర్యాల శ్వేత బిజినెస్ మేనేజ్మెంట్‌లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను ఇటీవల పూర్తి చేసింది. దీంతో ఆమెను శుక్రవారం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహా ఆ పార్టీ నాయకులతోకలిసి సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగార్జున యాదగిరి, కొండ యల్లయ్య, కాటం వెంకన్న, రామ కృష్ట, ఉపేందర్, యాదగిరి, సంతోష్, సాయికుమార్ పాల్గొన్నారు.



# సంతోషిమాత దేవాలయంలో బ్రహ్మోత్సవం

- 16న ఆదివారం బ్రహ్మోత్సవం
- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ సభ్యులు
- బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో భక్తుల కొంగుబంగారంగా విలాసిల్లుతున్న విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవము నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. పాత బస్టాండ్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కను ఉన్న సంతోషిమాత ఆలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రత్యేక పూజలతో పాటు ప్రతి ఏటా దేవాలయ ప్రతిష్ట రోజున బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా ఈ ఏడాది ఈనెల 16న ఆదివారం ఒక్కరోజే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**28 వసంతాలు పూర్తి..** సంతోషిమాత ఆలయాన్ని 1995 జూన్ 8 జ్యేష్ట శుద్ధ దశమిన పుష్పగిరి పీఠాధిపతి అభివోదండ విద్యా నరసింహ భారతి స్వామి కరకమలములతో ప్రతిష్టించారు. నాటి నుంచి నేటి వరకు ఏటా బ్రహ్మోత్సవాలను సంతోషిమాత భక్తులు ఘనంగా నిర్వహిస్తూ ఉన్నారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు 28 సంవత్సరాలు పూర్తి చేసుకుని 29వ సంవత్సరంలోకి అడిగిడనున్నాయి. ఈ ఆలయంలో శ్రీ సత్య సాంబశివుడు, శ్రీ లక్ష్మీ గణపతి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి సంతాన నాగదేవత, మానసా దేవి విగ్రహాలతో పాటు నవగ్రహాలు ప్రతిష్టించారు. బ్రహ్మోత్సవాలతో పాటు నిత్యం ఆలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహిస్తుంటారు.



**ఒక్కరోజు బ్రహ్మోత్సవం..** ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 16న ఆదివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. దేవాలయ ప్రధాన అర్చకులు ఇటువంటి శివరామకృష్ణ శర్మ, భట్టారం వంశీకృష్ణ శర్మలు ఉదయం 7 గంటల 11 నిమిషములకు కలశ స్థాపనతో పూజలు ప్రారంభించి శ్రీ సంతోషిమాత శ్రీ సత్యసాంభశివుడు, శ్రీ లక్ష్మీగణపతి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత, మానసా దేవి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి నూతన పట్టు వస్త్రాలతో అలంకరించనున్నారు. ఈ సందర్భంగా భక్తులచే ఉదయం 10 గంటలకు మల్లెల పుష్పార్చన, పసుపు కొమ్ముల పూజ, గాజుల పూజ, కుంకుమ పూజలతో పాటు రుద్ర హోమం గణపతి హోమం, లలిత హోమం నిర్వహించనున్నారు. మహా పూర్ణాహుతి నిర్వహించిన అనంతరం సంతోషిమాత అమ్మవారికి మహా సామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమంతో బ్రహ్మోత్సవం ముగింపు పలకనున్నారు. ఈ విశేష పూజలకు భక్తులు దంపతి సమేతంగా హాజరై అధిక సంఖ్యలో విజయవంతం చేయగలరు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం కూడా నిర్వహించనున్నామని దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్‌లు పేర్కొన్నారు. పూజల సమాచారం కొరకు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తంను సంప్రదించాలని తెలిపారు.

# ఉదయసముద్రం పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం



**నార్కట్‌పల్లి, జూన్ 14 ప్రభాతవార్త:** బ్రాహ్మణ వెల్లెంల లోని ఉదయసముద్రం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రాజెక్టు అధికారులను రాష్ట్ర ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ హరిచందన, మరియు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రాజెక్టును సందర్శించి మాట్లాడారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాజెక్టును సందర్శించి ప్రారంభిస్తారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్టు పనులు అసంపూర్తిగా మిగిలాయని, తాము వాటి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం కోసం రక్తదానం చేయాలి

**మేళ్లచెరువు జూన్ 14 ప్రభాతవార్త:** స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో శు క్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవ కార్యక్రమాలల్లో భాగంగా కోదాడ తిరుమల హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం కలుగుతుందని, ఎలాంటి అనారోగ్యములు ఉండవని అన్నా రు. నిత్యం మహిళల కాన్పులు జరుగుతున్నాయని, కాన్పుల్లో చాలా మందికి (సిజరిన్) పెద్ద ఆపరేషన్లు చేయాలి స వస్తుందని, ఈ సందర్భంలో రక్తం అవసరం ఉంటుందని, నిత్యం ప్రతిరోజు అనేక మంది అనేక రకాలుగా ఆపదల్లో ఉంటున్నారని, వారికి తక్షణమే రక్తం అందిస్తే వారి ప్రాణాలు క్షేమంగా ఉంటాయని, ఇందుకో సం ఏర్పాటు చేస్తున న్న రక్తదాన శిబిరాల్లో ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పరి శ్రమ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, సీనియర్ వైద్యులు డాక్టర్ సాయికిరణ్, హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఏజిఎం శ్రీనివాసరావుతోపాటు అన్నిశాఖల, అని న్న విభాగాల అధిపతులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

- సన్మానించిన ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్ దంపతులు





**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో శుక్రవారం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గడిపల్లి శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ చింతకింది రాందాస్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేషన, రాజాపేట మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, ఎంసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్, విఠల్ నాయక్, బొంత సుధాకర్, ఇంజ నరేశ్, రపోలు లక్మరెడ్డి, భల్ల శ్రీకాంత్, కళ్యం పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన అదర్శ పాఠశాల విద్యార్థులు

**నిడమనూరు, జూన్ 14, ప్రభాతవార్త:** ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్)కు నిడమనూరు మండల కేంద్రానికి చెందిన అదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను అర్థికంగా అదుకొని, డ్రాపవుట్ల సంఖ్యను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిటీ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఈ స్కాలర్‌షిప్‌ను అందిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా లక్ష మందికి కేంద్ర ప్రభుత్వం ఈ ఉపకార వేతనాలను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గత డిసెంబర్ 10వ తేదిన నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో నిడమనూరు మండల కేంద్రంలోని అదర్శ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను 8వ తరగతి పూర్తి చేసుకున్న కోడి వెంకట్, కొంగరి చిన్మయి ఎంపికయ్యారు. వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం రూ. 12 వేల చొప్పున అందిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.





# పదోన్నతిపై బదిలీ అయిన ప్రధానోపాధ్యాయురాలు మాధవి

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలిగా చక్కటి విధులు నిర్వర్తించిన మాధవి ఇటీవల నిర్వహించిన పదోన్నతి బదిలీలతో వలిగొండ మండలం పులిగిల్ల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా వెళ్లారు. బాధ్యతలు తీసుకున్నానంతరం ఆమె మాట్లాడుతూ.. రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు, పేరెంట్స్, నాయకులు, జర్నలిస్టులు, ప్రాంతం జీవితంలో మరిచిపోలేనిదని అన్నారు.



# జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50శాతం రాయితీ కల్పించాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టు యూనియన్ సభ్యులు



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వరనంయలో శుక్రవారం జిల్లా కలెక్టరన హనుమంతు కె.జెండగేను కలిసి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. దానికి వారు సానుకూలంగా స్పందించి రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్, జర్నలిస్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావం పెంపొందించుకోవాలి

*మిర్యాలగూడ, జూన్ 14 ప్రభాతవార్త*





అనందమయ సుఖమయజీవనానికి ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని అధ్యాత్మికవేత్త శ్రీశ్రీ రామానుజ చిన్నజీయర్ స్వామి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని గీతామందిర్ శ్రీ రుక్మిణి సత్యభావ సమేతశ్రీ కృష్ణదేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోతవ వేడుకల్లోఅయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. చిన్నజీయర్‌స్వామి రాక పురస్కరించుకొని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), అలయ కమిటి అధ్యక్షులు బండారు కుశలయ్యల సమక్షంలో వేదపండితులు పూర్ణ కుంభం స్వాగతి పలికారు. ఈ కార్యక్రమంలో 42వ కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్(అయిల్), ఎఎంసి మాజీ డైరెక్టర్ గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి జూన్ 14 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శు క్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజ య్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రావ ాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేయండి

## దాతల సేవలు అభినందనీయం చినజయర్ స్వామి

*త్రిపురారం,14జూన్,ప్రభాతవార్త:*

ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన చారిత్రాత్మకమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాశిష్టత గొప్పదని దాని అభివృద్ధికి కృషి చేయాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన జీయర్‌స్వామి అన్నారు. మండలంలోని బొర్రాయి పాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రవేశ ముఖ ద్వారానికి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్చ్‌ను ఆయన మంగళశాసనముతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన చిన కోటిరెడ్డితో కలిసి ఆలయ ప్రాకారాల పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పురాతన దైవ క్షేత్రాలు సంరక్షించాల్సి న బాధ్యత మనపై ఉందని, అందుకు దాతల సహకారం అసరమన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయం అని కార్యక్రమాలన్ని సామాజిక స్పృహతో ,ఆధ్యాత్మిక భావాలు మేళవించి లోక కళ్యాణార్థం నిర్వహించాలన్నారు. దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అందుకు అందరూ భక్తి భావనను అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారిని తన మంగళకర శాసనములతో అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే అతి పురాతన దేవాలయం అని, ఆలయ అ అంతకుముందు వారిని పూలవర్షంతో, కోలాటాలు, మంగళ వాయిద్యాలతో, ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో అర్చకులు ఫణికువ ారాచార్యులు, సంజయ్ త్రిపాఠిలు వేదవ ంత్రోచ్చరణలతో స్వాగతం పలికి



ఆలయ ప్రవేశం గావించారు. అనంతరం ఆలయ కమిటి నిర్వాహకులు వారిని పూల మాలల ు, శాలువాలతో పాటు దేవా లయ జ్ఞాపికను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్చ్ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎల్పీ మాజి నేత జానారెడ్డి సతీమణి కుందూరు సుమతి, టిపిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్పీటిసి ధానావత్ భారతి, మండల ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, దనావత్ భాస్కర్ నాయక్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి మాజి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, నాయకులు అనంతరెడ్డి, దన్‌సింగ్ నాయక్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 14 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు. ఈ కార ్య క్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఎరగాని గోపాలం, సైదులు, పుష్పావతి, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ కేంద్రాన్ని సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంకు చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంకు ముఖ్యఅతిధిగా, ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భోనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలేరు మున్సిపల్ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గం ఘనంగా శాఉలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ లక్ష్మి, కౌన్సిలర్‌లు చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి, బేతి రాములు, గుత్తా శమంతక రెడ్డి, సంగు భూపతి, జుకంటి శ్రీకాంత్, మోర్చాల సునీత, కోఆప్షన్ మెంబర్ ఎండి. రియాజ్, బుల్య రాణి తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 14 ప్రభాతవార్త*

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కారో ్పరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చందర్‌రావు అనా ్నరు. శుక్రవారం ఈ విషయమై పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఎంఈవో సైదానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చందర్‌రావు మాట్లాడుతూ అధికఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. యూనిఫామ్స్, బుక్స్, షూ, స్టేషనరీ వంటి వాటిని పాఠశాలలో అధిక ధరలకు అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా పాఠశాలలోనే బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతూ విద్యార్థులతల్లి దం డ్రులపై అధిక భారం మోపుతున్న పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ , ప్రవీణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని బ్యాంక్ ఎదుట ధర్నా

మిర్యాలగూడ, జూన్ 14 ప్రభాతవార్త

స్కేల్ అఫ్ ఫైనాన్స్ రుణ పరిమితి పెంచి తెలంగాణ ప్రభుత్వం రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లుఅన్నారు. పంట రుణాల రీషెడ్యూల్ కోరుతూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో మిర్యాలగూడ మండల అవంతీపురం కెనరా బ్యాంక్ముందు ధర్నా చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నందున స్కేల్అఫ్ ఫైనాన్స్ పరిమితిని పెంచి రైతులకు రుణాలుఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగారెడ్డి,



మండల కార్యదర్శి గోవింద్‌రెడ్డి, కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, చౌగాని వెంకన్న, వీరారెడ్డి, నాగేశ్వర్‌రావు, లింగయ్య, అశీర్వాదం, రవ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు నియంత్రించాలనిఎంఇఓ కార్యాలయం ముట్టడి

మిర్యాలగూడ, జూన్ 14 ప్రభాతవార్త



ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిసి సంఘాల అధ్వర్యంలో మిర్యాలగూడ ఎంఇఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు పగిడి జీడయ్యయాదవ్, తిరుమలగిరి అశోక్‌లు పట్టణంలోని నారాయణ ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, యూనిఫ్, బెల్ట్‌టైలు విక్రయిస్తూ విద్యావ్యాపారం సాగిస్తున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు విద్యార్థి సంఘం కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, పట్టణ యువజన సంఘం అధ్యక్షులు చిలకల మురళీయాదవ్, పోలగాని వెంకటేష్‌గౌడ్, సిద్దంరాజు, అర్లపూడి శ్రీను, ఉపేందర్, గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా మిషన్ భగీరథ ఇంటింటి సర్వే

### ఎంపిడిఓ శేషగిరిశర్మ

మిర్యాలగూడ, జూన్ 14 ప్రభాతవార్త



మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీరు అందుతుందా? లేదా? అనే విషయాలపై ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ ఇంటింటి సర్వేపనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు సర్వే పనుల పరిశీలో భాగంగామిర్యాలగూడ మండలంలోని అలగడప, సుబ్బారెడ్డిగూడెం, కాల్వపల్లి, అవంతీపురం, జాలుబాయితండా తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే పనులనుఎంపిఓ వీరారెడ్డితో కలిసి పరిశీలించి స్థానిక పంచాయతీ కార్యదర్శులతో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 10నుండి 19 వరకు నిర్వహిస్తున్న మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ మార్గ నిర్ధేశాల మేరకు సిబ్బంది ప్రతి ఇంటినిసందర్శించి మిషన్ భగీరథ కులాయి ఉందా? లేదా? ఉంటే అయా ఇంటికి తాగునీరు అందుతుందా? అందుకుంటే పైప్‌లైన్ మరమ్మతు నిర్వహణ, ఇంటి యాజమానిఅధార్‌కార్డు, ఫోన్‌నెంబర్, ఫోటోతో సహా నమోదు చేయాలన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, సోమిడి గాయత్రిరెడ్డి, జగదీష్ తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### -మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ

మిర్యాలగూడ, జూన్ 14 ప్రభాతవార్త



వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు ప్రజలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ సూచించారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి, కాల్వపల్లి గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులనివారణ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంకటమ్మ, ఎంపిఓ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శులువిజయ్‌కుమార్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

మిర్యాలగూడ, జూన్ 14 ప్రభాతవార



ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంపై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని కొత్తగూడెం శివారులో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన జింకల సైదులు'(40) తన కుమార్తె మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఏరియా అసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో పరామర్శించి, తిరిగి ద్విచక్రవాహనంపై బొత్తలపాలెం వెళ్తుండగా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులోని ద్విచక్రవాహనం అదుపు తప్పి పల్టీకొట్టడంతోతలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు.




## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

మేళ్లచెరువు జూన్ 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సందంర్భంగా అమ్మవార్లకు సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు, విశేష అర్చనలు పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రవ వాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉచిత విద్య, సౌకర్యాలను విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రచారం చేయాలి

## విద్యుత్‌షాక్‌కి గురై గేదె మృతి

మిర్యాలగూడ, జూన్ 14 ప్రభాతవార్త



విద్యుత్‌షాక్‌కి గురై గేదె మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో జరిగింది. అదే గ్రామానికి చెందిన బొడ్డు లింగయ్యకు గేదె మేత కోసం సమీపంలోని పొలాల్లోకి వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేస్తుండగా విద్యుత్ వైర్‌ని తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని, ప్రభుత్వం అర్థికంగా అదుకోవాలని యాజమాని లింగయ్య కోరారు.

## ట్రాక్టర్ బోల్తా: డ్రైవర్ మృతి

మిర్యాలగూడ, జూన్ 14 ప్రభాతవార్త



ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడడంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన ఘటన అడవిదేవులపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంఅడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పచ్చిపాల లక్ష్మినారాయణ(26) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అడవిదేవులపల్లి నుండి త్రిపురారం మండలకేంద్రానికి వెళ్లి ముక్కరాయి అన్‌లోడ్ చేసి తిరిగి వస్తుండగా అడవిదేవులపల్లి సమీపంలో ట్రాక్టర్ అదపు తప్పి బండరాయిని ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ పల్టీకొట్టడంతో డ్రైవర్ లక్ష్మినారాయణ రోడ్డుపై పడడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తల్లి చౌడమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుపోలీసులు తెలిపారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఇంటింటి సర్వే

<u>పెన్‌పహాడ్,14జూన్,ప్రభాతవార్త:</u>
మండలంలోని మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీరు సరఫరాపై గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపిఓ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహిస్తున్న సర్వేని పరిశీలించి మాట్లాడారు. ఇంటింటి నల్లా కనెక్షన్, మిషన్ భగీరథ నీటి సరఫరా, నీళ్లు సరిపోతున్నాయాలేదా తదితర వివరాలను సేకరించి సర్వే చేస్తున్న అధికారులు ఇంటి యజమానితో మాట్లాడుతూ ఫోటోలు తీస్తూ వివరాలు నమోదు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణ సందీప్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండటానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సర్వేను ముమ్మరంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీలోపు పూర్తి చేయాలని



ఉన్నతాధికారులు వారికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విబికెలు మమత, సరిత, కారోబార్ శ్రవణ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### డాక్టర్ స్రవంతి

<u>పెన్‌పహాడ్,14జూన్,ప్రభాతవార్త:</u>
వర్షాకాలం సమీపించినందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు , ఈగలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. డెంగ్యూ , మలేరియా లాంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తిస్తాయని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగించి వ్యాధులబారిన పడకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలలో ప్రజలకు అంటువ్యాధులపై అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ




కార్యక్రమంలో ఎంపిఓ నరేష్, గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణ సందీప్, పంచాయతీ కార్యదర్శి శివానాయక్, సూపర్వైజర్ సైదులు, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఏఎన్ఎంలు దుర్గ భావాని, వీరమ్మ, అంగన్వాడీలు ఊర్మిళ, విజయ, ఆశా కార్యకర్తలు కవిత, వెంకటరమణ, గ్రామపంచాయతీ సిబ్బంది శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

<u>మఠంపల్లి జూన్ 14 ప్రభాతవార్త</u>
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా చేపట్టిన బడి బాట కార్య క్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెదవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పానుగోడు చ త్రునాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి విద్యా సంవత్స ర ప్రారంభ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా తహసిల్దార్ మంగ రాథోడ్, ఎంపిడివో జానకిరాములు హాజరయ్యారు. వారితో కలిసి విద్యార్థులకు పాఠ ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్దులకు కార్పోరేట్ సూళ్లు మాదిరిగానే అన్ని వసతులు కల్పిస్తున్నారని వా టిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్దులు చదువులో రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధి కారి వేణుగోపాల్, అల్లీపురం కాంప్లెక్స్



ప్రధానోపాధ్యాయడు శేషిరెడ్డి, ఏపిఎం సౌజన్య, ప్రధానోపాద్యాయులు పివి. దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, వివిధ పాఠశాలల ప్రదానోపాద్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనా న్నరు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణకు ఉద్యమ బాట

### -వ్య.కా.సం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ

<u>నేరేడుచర్ల జూన్ 14 ప్రభాతవార్త</u>
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాది హామీ పథకానికి నిధుల కోత విధిస్తూ నిరీ ర్వర్యం చేయాలని ప్రయత్నిస్తుందని, ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమబాటచేపడతామని వ్య.కా. సంఘం సూరా ్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం బోడల్‌దిన్న గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కావాలనే నిర్వీర్యం చేసు ్తందని, ఉపాధి హామీ పథకం నిదులకోత విధించి ఉపాధి కూలీలకు ఉపాది పథకాన్ని దూరం చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోపం వచ్చినప్పుడల్లా ఉపాధి హామీ పథకాని ్నఎత్తివేస్తామని అంటున్నాడని, గ్రామాల్లో ఉన్న బిజెపి నేతలు కూడా అదేమాట అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ పథకం రద్దు కాకుండా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉపాది కార్మికులకు పనిదినాలు 200 రోజులకు పెంచాలని, కూలీ రేట్లు రూ.600లు పెంచాలని, ఫే స్లిప్ గతంలో ఇచ్ ్చన విధంగా ఇపుడు కూడా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ ్యక్షుడు రావుల సత్యం , మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయినసింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.






## అమ్మ ఆదర్శ కమిటి పనుల సమీక్ష

<u>నూతనకల్,14జూన్,ప్రభాతవార్త:</u>



అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సిఈవో అప్పారావు అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. అదేవిదంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నేడు ఉదయం 10 గంటలకు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, ఉచిత యూనిఫాంలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో మదుసూదన్‌రాజు, జిల్లా విద్యాధికారి అశోక్, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి సునీత, ఎంఈవో రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాక

<u>నూతనకల్,14జూన్,ప్రభాతవార్త:</u>
నేడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండల కేంద్రానికి విచ్చేయనున్నట్లు తుంగతుర్తి మా ర్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార ్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పు స్తకాలు, నోట్‌బుక్స్, ఉచిత యూ



నిఫాంలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ హాజరవుతున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## లచ్చిమల్ల సైదులు మృతిపట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం

<u>పెన్‌పహాడ్,14జూన్,ప్రభాతవార్త:</u>
మండల పరిధిలోని చీరాల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు లచ్చిమల్ల వెంకన్న తండ్రి లచ్చిమల్ల సైదులు గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా, ఆయన మృతిపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు , గ్రామశాఖ అధ్యక్షులు యడ్ల వెంకట్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సైదులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించినవారిలో మాజి వార్డు సభ్యులు చింత రాంబాబు, పరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లకమల్ల కృష్ణ, కామల్ల రాములు, కామల్ల వీరయ్య, లకమల్ల సోమయ్య, పోతురాజు గోపయ్య, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేగా వినతిపత్రం అందజేత

ఆలేరు (ప్రభాతవార్త):

ఆలేరు మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్మికులు విధులు నిర్వస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ శుక్రవారం ఆలేరు మున్సిపల్ సర్వసభ సమావేశంకు ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరైన సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయంలో వివిధ కేటగిరిలో పారిశుద్ధ్య సిబ్బంది, వాటర్ మెన్ ఎలక్ట్రిషన్స్, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నాము. ఇంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో గ్రామపంచాయతీలో 30 సంవత్సరముల నుండి చాలీచాలని వేతనాలతో దుర్భేధ్యమైన జీవితం గడిపినాము. 1984 సంవత్సరంలో టీ.అంజయ్య ముఖ్యంత్రిగా ఉన్నప్పుడు జీఓ ఎంస్ నెం.557 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందిని క్రమబద్ధీకరించడం జరిగింది. మరలా ఇంతవరకు ఎన్ని ప్రభుత్వాలు మారిన అప్పటి నుండి నేటి వరకు గ్రామ పంచాయతీ సిబ్బందిని గాని, మున్సిపల్ సిబ్బందిని గాని క్రమబద్ధీకరణ జరుగలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఆలేరు మేజర్ గ్రామ పంచాయతీనిని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం మునిసిపాలిటీలో పనిచేయుచున్న సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం అందరికీ వేతనాలు పెంచడం జరిగింది. అలాగే మేడే సందర్భంగా గౌరవ



ముఖ్యమంత్రి పారిశుద్ధ్య కార్మికుల కష్టానికనుగునంగా మరల వెయ్యి రూపాయలు పెంచడం జరిగింది. ప్రస్తుతం పెంచిన వేతనాలు పెరిగిన నిత్యావసర ధరలు, పిల్లల చదువులు, కుటుంబ పోషణ భారంగా అగుచున్నది. ఇటీవల వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ చేశారాని, ఎన్నో ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో దుర్భేద్యమైన జీవితం గడుపుచున్న మున్సిపల్ సిబ్బందిని ముఖ్యమంత్రి హాయాంలో క్రమబద్ధీకరించుటకు, ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువళ్లీ, రాబోయే అసెంబ్లీ సమావేశాలలో ఇట్టి విషయాన్ని ప్రస్తావించి, తమ వంతు సమాయ సహకారాములు అందించి, మేశా కుటుంబాల జీవితాలతో సంతోషాలు నింపగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, ఎండి.జైన్, బాల కుమార్, ఎల్లయ్య, ఏలియా, సుధీర్, రవి, పరమేష్, మల్లేష్, నర్సీయ్య, జయమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.




## ఐవిఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు (ప్రభాతవార్త):



ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం ఉత్సవ ఆహ్వాన పత్రికను పోస్టర్‌ను శుక్రవారం హైదరాబాద్ నాగోల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 23 ఆదివారం ప్రకాష్ గార్డెన్‌లో జరిగే కార్యక్రమం ముఖ్యఅతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్‌లు హాజరవుతారని, ఇంటర్నేషనల్ వైశ్య షాప్ ఫెడరేషన్ సభ్యులు హాజరుకావాలని అన్నారు. ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తకి ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ ఉప్పల శ్రీనివాస్ గుప్తాకి, ఐవిఎఫ్ స్టేట్ అడ్వైజర్ ముత్యాల సత్తయ్యకి, ఐవిఎఫ్ రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రటరీ పబ్బా శేఖర్ గుప్తాకి, ఐవిఎఫ్ అడిషనల్ జనరల్ సెక్రటరీ కటకం శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే పనులను సత్వరమే పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి (ప్రభాతవార్త):

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో ఆయన సమీక్షిస్తూ... అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించి కనీస వసతులైన త్రాగునీరు, మైనర్ రిపేర్లు, కిటికీలు, తలుపుల రిపేర్లు, విద్యుత్ పనులు, ఫ్యాన్స్, లైట్స్ పనులు, ఉపాధి హామీ పనుల క్రింద టాయ్లెట్స్, బాలికల కోసం ప్రత్యేక టాయ్లెట్స్ పనులు సత్వరమే పూర్తి చేసుకోవాలని, ప్రతి పాఠశాలకు పనుల వారిగా ఫైల్స్ ఏర్పాటు చేసుకోవాలని, పనులు పూర్తయిన చోట ఎంపీడీఓలు పరిశీలించి సంబంధిత బడ్జెట్ రిలీజ్ చేయాలని, పనులు పూర్తయిన పాఠశాలలో పెయింటింగ్ పనుల కోసం వివరాలు పంపాలని తెలిపారు. మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పకడ్బందీతో వేగంగా జరగాలని, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు పూర్తి సమన్వయంతో క్షేత్రస్థాయిలో సర్వేను పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలోని గ్రామ పంచాయితీలు, హ్యాబిటేషన్లలో ఇంటింటి సర్వే వివరాలను



పంచాయతీ సెక్రటరీల ద్వారా యాప్‌లో అప్లోడ్ వేగంగా నిర్వహించాలని, సర్వే ప్రాముఖ్యతను అందరూ గమనించాలని, ప్రతి ఒక్క ఇంటికి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా సర్వే నిర్వహించాలని, ప్రతి ఇంటి నల్లా కనెక్షన్ వివరాలను నమోదు చేయాలని, లింక్ హౌజెస్ మిస్ అయితే వారిని కొత్తగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం

### -ఆటపాటలతో అంగన్వాడీ విద్య

### -ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి

మోటకొండూర్ (ప్రభాతవార్త):

అంగన్వాడీ కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం ఆట పాటలతో 5 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అందిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి అన్నారు. ఆమె శుక్రవారం మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో అంగన్వాడీ బడి బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలోని చిన్నారులకు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఐసిడిఎస్ సిడిపో చంద్రకళ, సూపర్వైజర్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, సంఘ బంధం అధ్యక్షురాలు నవనీత, అంగన్వాడీ టీచర్లు సిద్దమ్మ, భాగ్యలక్ష్మి, వసంత, ఆశా వర్కర్ సంతోష, విబికే తల్లులు తదితరులు పాల్గొన్నారు.




## త్రిబుల్ ఆర్ బాధితులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చాలి

వలిగొండ (ప్రభాతవార్త):

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి ఎంపీ నేటి స్థానిక



జిల్లా మంత్రి భువనగిరి ఎమ్మెల్యే, ఎంపీలు త్రిబుల్ ఆర్ బాధితులకు మేము అధికారంలోకి వస్తే అలైన్మెంట్‌ను మారుస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వర్కట్ పల్లి, గోకారం, పహిల్వాన్ పురం, పొద్దుటూర్, రెడ్ల రేపాక ఐదు గ్రామాల్లో ఈ రోడ్డు రావడంతో అనేకమంది చిన్న సన్నకారు రైతులు తమ భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. మరొకవక్క చౌటుప్పల్ ఆర్డీవో జంక్షన్ల కోసం 103 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తుందని, దీనికి ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని, రైతులు భూములు ఇవ్వమని తెగేసి చెబుతున్న మళ్లీ రైతులతో ఆర్డీఓల పరిధిలో అభిప్రాయ సేకరణ చేయాలని, పాస్ పుస్తకాలు, మిగతా డాక్యుమెంట్లు తీసుకురావాలని అధికారులు ఆదేశించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు వెంటనే స్పందించాలని, అలైన్మెంటును మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని, ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మదర్ డైరీ ఉద్యోగుల దశాబ్దాల కళ నెరవేర్చి సంక్షేమానికి పెద్దపీట వేసిన చైర్మన్

తుర్కపల్లి (ప్రభాతవార్త):



మదర్ డైరీ ఉద్యోగుల శతాబ్దాల కల నెరవేర్చి సంక్షేమానికి పెద్దపీట వేసిన చైర్మన్, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మదర్ డైరీ ఉద్యోగస్తుడు బోయిని నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 238 మంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, 181 మంది ఉద్యోగులకు పదోన్నతులు దశాబ్దాల తరబడి నుండి మదర్ డైరీలో అసైన్మెంట్ పద్ధతి పైవిధులు నిర్వహిస్తున్న 238 మంది ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తూ మదర్ డైరీ పాలకవరగన సభ్యులు పచ్చ జెండా ఊపారని, మదర్ డైరీ చరిత్రలోనే ఇది ఒక సువర్ణ అధ్యాయమని, నలగొండ-రంగారెడ్డి జిల్లాల మదర్ డైరీ రైతు బిడ్డలు ఉద్యోగస్తులు సంబరాలు జరుపుకొని హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఉద్యోగుల దశాబ్దాల కళను సమస్యలను పరిష్కరించారని, చొరవ చూపిన మదర్ డైరీ చైర్మన్, లింగాల శ్రీకర్ రెడ్డి, పాలకవర్గం చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, ఫిరంగి వెంకట్ రామ్ రెడ్డి, కర్నాటి జయశ్రీ, చల్లా సురేందర్ రెడ్డి, రచ్చ లక్ష్మణ్ శివారెడ్డి, కొట్ల జలంధర్ రెడ్డి, కందాల అలివేలు, గూడూరు శ్రీధర్ రెడ్డి, కస్తూరి పాండు, గొల్లపల్లి రామ్ రెడ్డి, మందండి ప్రభాకర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ బి.కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## సొసైటీ చైర్మన్‌గా గొల్లపల్లి రాంరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం జాలపాల సొసైటీ చైర్మన్‌గా గొల్లపల్లి రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం తిరిగి రామ్ రెడ్డిని ఎన్నుకున్నారు. కొత్త డైరెక్టర్లుగా కొండం ప్రభాకర్ రెడ్డి, కొల్లూరి కనకయ్యలను ఎన్నుకున్నారు. మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, ఇతర డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, పాల సొసైటీ సభ్యులు రామ్ రెడ్డిని సన్మానించారు.

# హుజూర్ నగర్ వార్త

## ఆపదలో ఎందరికో రక్తాన్ని అందించి ఆదర్శంగా నిలిచిన షేక్ మన్సూర్ అలీ

### 48 సార్లు రక్తదానం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 14 (ప్రభాతవార్త)

48 సార్లు రక్తదానం చేస్తూ ఎందరికో ప్రాణాపాయ స్థితినుంచి కాపాడి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన అనుభవ వైద్యులు,సామాజిక కార్యకర్త షేక్ మన్సూర్ అలీ. ఇండియన్ రెడ్ క్రాస్ శాశ్వత సభ్యుడిగా పని చేస్తూ ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని ఇవ్వడమే కాకుండా ఇతరుల ద్వారా రక్తాన్ని అందించేందుకు స్ఫూర్తిని అందిస్తూ ఆపద్బాంధవుడిగా ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సైతం ఆపదలో ఉన్న మరొకరికి రక్తాన్ని దానం చేసి ఇండియన్ రెడ్ క్రాస్ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారు మన్సూర్ అలీ, నేడు చాలా చోట్ల బ్లడ్ బ్యాంకులు అందుబాటులో ఉండగా 25 సంవత్సరాల క్రితం కాంపౌండర్‌గా హుజూర్‌నగర్‌లో నూతక్కి నర్సింగ్ హోమ్, సుజాత నర్సింగ్ హోమ్‌లలో ఆయన పని చేస్తూ రక్తదానం చేయాలంటే భయపడే రోజుల్లో హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ, నల్లగొండలోని వివిధ నర్సింగ్ హోమ్‌లలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ క్యాంప్ పుల్లో సైతం పాల్గొని ఆయన రక్తాన్ని అందించారు. అత్యవసర సమయాల్లో, అత్యవసర ఆపరేషన్లలో పేద రోగులకు రక్తం కొనుక్కోలేని సందర్భంలో ఉచితంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఎన్నో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రశంసాపత్రాలు పొందారు. అవసరమైనప్పుడల్లా వెళ్లి రక్తాన్ని ఇచ్చి ఎంతో మంది ప్రభుత్వాధి కారుల ప్రశంసలు పొంది ఉన్నారు మన్సూర్ అలీ. ప్రస్తుతం పట్టణంలో ఆర్ఎంపి గ్రామీణ వైద్యునిగా ఎంతో మందికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలుపుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన కోరుతున్నారు.



## స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ పరీక్షించాలి

### ఎంవిఐకు వినతిపత్రం ఇచ్చిన బిజెపి జిల్లా కార్యదర్శి హరీష్

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 14 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌ను పరీక్షించాలని బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొండా హరీష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కోదాడలో ఉన్న ఎంవిఐ జిలానీని కలిసి ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు వేసవి సెలవుల వల్ల మూసివేసి రెండు నెలలు గడిచిందని, తిరిగి పాఠశాలలు ప్రారంభం కావడం వల్ల స్కూల్ బస్సులు తిరిగి ప్రారంభిస్తున్నారని వాటిని పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను అందించాలని ఆయన కోరారు. విద్యార్థులు బస్సుల్లో, ఆటోల్లో ఇతర వాహనాల్లో స్కూళ్లకు చదువుల నిమిత్తం వచ్చి పోతుంటారని వాహనాలు సరిగా లేకుంటే ప్రమాదం జరిగితే విద్యార్థులు గాయపడటం, చనిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో కండిషన్ ఉన్న వాహనాలకే పరిమితులు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.



## ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి

నేరేడుచర్ల జూన్ 14 (ప్రభాతవార్త)



విద్యార్థినీ విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని నేరేడుచర్ల మున్సిపాలిటీ 8వ వార్డ్‌కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత నగేష్ కోరారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టి విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్య అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలతోపాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచితపుస్తకాలు, ఉచిత దుస్తులు ఇస్తూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనసూర్య, ఉపాధ్యాయురాలు వహీదా, తల్లిదండ్రులు పత్తిపాటి అశోక్, ఆవుల శ్రీను, బొడ్డుమంచి ఏప్సిబా తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలి

### - బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 14 (ప్రభాతవార్త)




ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని 50 సంవత్సరాలు నిండిన మలిదశ ఉద్యమకారులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని బిసి సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం బిసి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో వివిధ వర్గాల నాయకులు జెఏసిగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాజీలేని పోరాటాలు చేశారని వారి పోరాట, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి కారణమన్నారు. ఎన్నో సార్లు జైలుకెళ్లి లాఠీ దెబ్బలు తిని నేడు వయోభారంతో బాధపడుతున్నఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. మహిళలకు మాదిరిగా ఉద్యమకారులకు ఉచిత బస్ సౌకర్యంతోపాటు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యతఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ, మండల అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, గడ్డం అంజియాదవ్, నాయకులు రాయల వెంకటేశ్వర్లు, సిహెచ్.నర్సింహాచారి, కర్నె కృష్ణ, శెట్టి శ్రీనివాస్, మోదాల మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

మేళ్లచెరువు జూన్ 14 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవార్లకు సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు, విశేష అర్చనలు పంచామృత అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భాను కిరణ్‌శర్మ, రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉచిత విద్య, సౌకర్యాలను విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రచారం చేయాలి


## రైతులంతా చీడ పీడల నివారణ కోసం లోతు దుక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మేళ్లచెరువు జూన్ 14 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా తమ తమ పంట భూముల్లో చీడ పీడలను నివారించడం కోసం లోతు దుక్కులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తొలకరి జల్లులు పడుతున్న ఈ సమయంలో 3 సెం.మీ. లోతు తగ్గకుండా సాలుకు అడ్డంగా దుక్కులు దున్నాలని, దీనివల్ల పంట సమయంలో ఆశించే చీడ పురుగులు, తెగుళ్ల కలిగించే శిలీంధ్రాలు భూమిలో ఆశ్రయం పొందుతాయని, వర్షం కురిసిన వెంటనే కోశస్థ దశ నుంచి తల్లి పురుగుగా లేదా రెక్కల పురుగు మారి బయటకు వస్తాయన్నారు. దీనివల్ల కలుపు విత్తనాలు కూడా నశించిపోతాయని, పంట కాలంలో కలుపు మందులకు, క్రిమి సంహారక మందులకు పెట్టుబడి కూడా తగ్గుతుందని, లోతు దుక్కుల వల్ల నీరు భూమిలో ఇంకే గుణం పెరుగుతుందని, వర్షపు నీరు ఎక్కడికక్కడే దున్నిన సాళ్లలో భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాలు పెరుగుతాయని, నేల కోతను అరికట్టి భూసారం వృద్ధి చెరెదుతుందని, భూమిలో గాలి శాతం పెరిగి సూక్ష్మ జీవుల సంఖ్య వృద్ధి చెంది సేంద్రియ వ్యర్థాలన్నీ కుళ్లి భూసారంగా మారతాయని, దీనివల్ల అధిక దిగుబడులుపొందవచ్చని అన్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక గురించి, ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించే ఏర్పాట్ల గురించి, చెరువు మట్టి, పశువుల ఎరువుల గురించి వివరించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## డీ ఫారెస్ట్ భూములు నిరుపేద దళితులకు ఇవ్వాలి

మేళ్లచెరువు జూన్ 14 (ప్రభాతవార్త)



మండలంలోని వేపలమాదారం గ్రామ పరిధిలో ఉన్న డీ ఫారెస్ట్, ఫారెస్ట్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ గ్రామాల్లో గల నిరుపేద దళితులు శుక్రవారం మండల ప్రజా ప్రతినిధులకు, మండల అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. డీ ఫారెస్ట్ భూములన్నీ నిరుపేదలైన దళిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఎకరం చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మండల ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుపేద దళిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# బాబోయ్ ఈ బాటకి వర్షం వస్తే నడుచుడు కష్టమేనా

**తుంగతుర్తి, జూన్ 14 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లే దారి వర్షం వస్తే ఇరుపక్కల వర్షపు నీరు వెళ్లే ఆస్కారం లేక పోవడం వల్ల నిండుకుండల కనీసం రెండు ఫీట్ల లోతు మేర ఆగి ప్రయాణికులకు అంతరాయం జరిగి ఆ వర్షపు నీటిలో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న ఎందరో నాయకులు వస్తున్న తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధిలో ఎలాంటి మార్పులు రాకపోవడం బాధాకరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అభివృద్ధి జరుగుతుందని తుంగతుర్తి పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా మారి నియోజకవర్గ ప్రాంతమైనప్పటికి పై మెరుపులాగా ప్రజలను మభ్య పెట్టే విధంగా ఆకర్షితులను చేశారే తప్ప అభివృద్ధి మాత్రం నోచుకోలేదు. కనీసం తుంగతుర్తి పట్టణ స్పెషల్ అధికారుల పర్యవేక్షణ చేసి తాత్కాలిక ఏర్పాటు అయిన చేస్తే బాగుంటుందని గ్రామీణ ప్రజలు కోరుకుంటున్నాం.



# తిరుమలగిరి మున్సిపాలిటీలో బడిబాట కార్యక్రమం

**తిరుమలగిరి (ప్రభాతవార్త):** తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులోని ప్రభుత్వ పాఠశాల ఈదుల పర్రె తండా పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఐ.శాంతయ్య, మండల నోడల్ అధికారి తిరుమలగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్‌లు గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులను కలిసి వారిని మోటివేట్ చేసి పిల్లలను బడికి పంపే విధంగా చూడగలరని చెప్పి పాఠశాలకు ఒక ఉపాధ్యాయుని ఏర్పాటు చేసి పాఠశాలను పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచిత పాఠ్య పుస్తకములు యూనిఫామ్స్ మధ్యాహ్న భోజన పథకంలో భోజనం అందించబడును కావున గ్రామ ప్రజలందరూ పాఠశాలలో విద్యార్థులను చేర్పించవలసిందిగా కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి సిహెచ్.నరేష్, ఉపాధ్యాయుడు పాముకుంట వెంకన్న, అంగన్వాడీ టీచర్ ఏ.అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి పరాభవం

**మోత్కూర్ (ప్రభాతవార్త):** బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర బ్రేవరేజెస్ మాజీ చైర్మన్ కంచల రామకృష్ణారెడ్డి సొంత మండలం మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్‌పై విశ్వాసం శుక్రవారం తన కుమారుడైన కంచర్ల అశోక్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి తొలగించి కొత్త చైర్మన్ ఎన్నుకోవడం బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను సింగిల్ విండో డైరెక్టర్ కూడా కాపాడుకోలేకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తన సొంత మండలం అయిన మోత్కూర్ మండలంలో సింగిల్ విండో చైర్మన్‌గా రెండు పర్యాయాలు కొనసాగి మూడోసారి తన కుమారునికి పార్టీ ఎమ్మెల్యేను ఒప్పించుకొని చైర్మన్‌గా గెలిపించుకున్నారు. అంతేకాకుండా మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌గా బీఆర్ఎస్ పార్టీ పూర్తి మెజార్టీతో గెలుపొంది కైవసం చేసుకున్నారు. కానీ పార్టీలో తన నియంతృత్వం పోకడలు మొదటి నుండి పార్టీ కష్టపడ్డ వారికి టికెట్లు ఇవ్వకుండా ఇతర పార్టీలో నుండి వచ్చిన వారి దగ్గర ఆశపడి పార్టీ టికెట్లు ఇవ్వడం ఎమ్మెల్యేని కాదని, తన మాటే చెల్లుబాటు కావాలని ఒంటెద్దు పోకడలు పోవడంతో పార్టీ కార్యకర్తల్లో నాయకుల్లో కంచర్ల రామకృష్ణా పై తీవ్ర అసంతృప్తి నెలకొంది. దీనితో బీఆర్ఎసన పార్టీ నాయకులు, కార్యకర్తలు అవకాశం కోసం సొంత గూటిలో ఎదు రుచ వాస్తుండగా అనతి కాలంలోనే బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరి మందుల శామ్యూల్ ఎమ్మెల్యే గెల వడం అధికార పార్టీ అండ దండలతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్‌లో ఉన్న అస ంతృప్తిని కూడీకరించుకొని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌లతోనే బీఆర్ఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకుంది. అవకాశం కోసం ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ పార్టీకి సరియైన సంపూర్ణ మెజార్టీ సింగిల్ విండోలో ఉన్నప్పుడు జిల్లా అధ్యక్షునిపై ఉన్న అసంతృప్తితో తన కుమారుడు సింగిల్ విండో చైర్మన్‌పై ఉన్న సంతృప్తిని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి కుమారుడు సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డిపై అవిశ్వాసానికి ఆ రాజ్యం పోశారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ సింగిల్ విండో డైరెక్టరులన పార్టీ పైనే బాటకంగా అసంతృప్తి వ్యక్తం చేస్తూ తన కుమారుడు సింగిల్విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డిపై అవిశ్వాసం పెట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అదును చూసుకొని బీఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన పేలపూడి వెంకటేశ్వర్లు, ఆకుల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, పద్మములను హక్కును చేర్చుకొని బీజేపీ సింగిల్ విండో డైరెక్టర్ బయ్యని చంద్రశేఖర్ సహకారంతో ఏకంగా పార్టీ ప్రకటించిన పేలపూడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లో చేర్చుకొని అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టి ఏకంగా సింగిల్ విండో చైర్మన్‌నే చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోనే నూతన ఉత్తేజాన్ని నింపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ పార్టీలో ఉన్న అసంతృప్తిని గ్రహించలేని జిల్లా అధ్యక్షుడు తన నియంతృత్వంతో బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని పరాభవం అంచులకు తీసుకెళ్లిందని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ బలంగా ఉన్నప్పుడు కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండకుండా ఇతర పార్టీ వారికి సహకారం చేసి బీఆర్ఎస్ పార్టీని కొంపముంచాడని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేతో విభేదించి తన పంతం నెగ్గడం కోసం తన అనుచరులకే అవకాశాలు ఇప్పించుకున్నప్పటికీ వారు కూడా తన మాట వినకుండా కాంగ్రెస్‌లో చేరడంతో రెంటికి చెడ్డ రాముని కథ అయినట్లుగా జరిగిందని పలువురు విమర్శిస్తున్నారు.

# సమన్వయంతో ప్రజాసమస్యలను పరిష్కారించాలి

## -ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య

**వేములపల్లి (ప్రభాతవార్త):** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు శాఖల వారీగా నివేదికలను చదివి వినిపించు అంశాలపై సర్వసభ్య సమావేశంలో చర్చ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందినప్పుడే మండలం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిచినట్లుగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, ఎంపీటీసీలు పల్లా వీరయ్య, చల్లబట్ల చైతన్య ప్రణీత్ రెడ్డి, సంద్యాల శ్రీరాంరెడ్డి, గడ్డం రాములమ్మ వెంకన్న యాదవ్, మేక లలిత, ఎంపీడీవో శారదాదేవి, నాయబ్ తహసీల్దార్ కోటేశ్వరి, మండల వైద్యాధికారి డాక్టర్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.




తుంగతుర్తి

వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి


**మద్దిరాల, జూన్ 14 (ప్రభాతవార్త):**



విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. మద్దిరాల గ్రామానికి చెందిన ముసిగుంపుల సోమయ్య రోజు మాదిరిగా పొలంలో గేదెలు మేపుతుండగా అక్కడ విద్యుత్ తీగలు కిందపడి ఉండటంతో గమనించక అటువైపు వెళ్లిన గేదెకు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు తెలిపారు. సుమారుగా రూ.50వేల నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**పెద్దవూర, జూన్ 14 (ప్రభాతవార్త):**



విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని సంగారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. సంగారం గ్రామానికి చెందిన కంచర్ల వెంకటరెడ్డి రోజు మాదిరిగా పొలంలో గేదెలు మేపుతుండగా అక్కడ విద్యుత్ తీగలు కిందపడి ఉండటంతో గమనించక అటువైపు వెళ్లిన ఆవుకు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు తెలిపారు. సుమారుగా రూ.80వేల నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతల స్వీకరణ

**శాలిగౌరారం (ప్రభాతవార్త):** మండలంలోని వివిధ గ్రామాల జడ్పీహెచ్ఎస్‌లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నియమితులయ్యారు. శాలిగౌరారం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా కే.మల్లయ్య, ఆకారం పాఠశాల హెచ్ఎంగా కే.మహేశ్వర్, వల్లాల పాఠశాల హెచ్ఎంగా కే.రవీందర్, బైరవుని బండ పాఠశాల హెచ్ఎంగా ఎస్.విజయనిర్మల, మనిమద్దె పాఠశాల హెచ్ఎంగా ఎం.శ్రీనివాసులు, చిత్తలూరు పాఠశాల హెచ్ఎంగా ఆర్.జ్యోతి, ఇటుకుల పహాడ్ పాఠశాల హెచ్ఎంగా కే.రామాచారి, మాదారం పాఠశాల హెచ్ఎంగా రామలింగాచారి, ఊట్కూరు పాఠశాల హెచ్ఎంగా ఏ.వెంకన్న బాధ్యతలు స్వీకరించారు. వీరికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇంటినెంబర్లు ఇవ్వాలని కమిషనర్‌కు సీపీఎం వినతి

*జనగామ టౌన్, జూన్ 14 (ప్రభాతవార్త) :* జనగామ పట్టణంలోని మూడవ విడత ఇందిరమ్మ లబ్దిదారులకు పట్టాలు ఇవ్వగా వాటిల్లో రేకుల ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటినెంబర్లు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు మెమోరాండం అందచేశారు. ఈసందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ ఎక్కడికిగాని దొక్కాడని స్థితిలో ఉండి కాయకష్టం చేసి ఇండ్లు కట్టుకున్నారని, అందులో ఉందామంటే కరెంటులేదని, ఇంటి కిరాయిలు వేయి రూపాయిల నోటువంటిదని, ఈరోజు



మూడువేలు ఉంటే ఐదువేలకు పెరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన ఐదులక్షల లోను ఇచ్చి వాగ్దానాలను నిలబెట్టుకోవాలన్నారు. అలాగే వాటికి మోటేషన్ చేసి ఇండ్ల నెంబర్లు ఇవ్వాలని, అందులో మౌలికసదు పాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరిని ఐక్యంచేసి పెద్దఎత్తున మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బూడిదగోపి, సుంచ విజేందర్, ఇందిరమ్మ లబ్దిదారుల అధ్యక్షురాలు కళ్యాణం లింగం, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లిత, రజిత, జయ, రమాదేవి, కమల, సౌందర్య, శాంత రమ, సుధాకర్, అండాలు, బాలస్వామి, పద్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన

*ఐనవోలు, (ప్రభాతవార్త)* ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన ఉంటుందని పున్నేలు గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలం లోని పున్నేలు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పర మేశ్వర్ ఆధ్వర్యంలో ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు పలకలపై అక్షరాలు పెట్టించి అక్షరాభ్యాస ఈ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ హెడ్ మిసెస్ మాధవి,ఎపిపిసి అధ్యక్షురాలు పొన్నం రామ,గుడి కందుల రేణుకలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, యాకయ్య, కొమురమ్మ, ఇందిరా, స్వప్న, నరేందర్,అంగన్వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## రక్తదాత మల్లిగారి రాజును అభినందించిన కలెక్టర్

*(ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 89సార్లు రక్తదానం చేసిన మల్లిగారి రాజును జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కడియంకు వినతి

*రఘునాథపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త) :*



మండలంలోని కోడూరు గ్రామస్తులు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం ఆయన నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ రాంబాబు ఆధ్వర్యంలో కోడూరు గ్రామస్తులు పలు అంశాలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పెద్దవాగులో పైపులు వేయడం శాశ్వత పరిష్కారం గురించి, కోడూరు నుంచి చీటూరు వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యేసానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో కోడూరు గ్రామపార్టీ అధ్యక్షుడు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

*రఘునాథపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలోని స్థానిక ప్రైమరీ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యా సం కార్యక్ర మాన్ని పురస్కరించుకుని స్థానిక లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారి సౌజన్యంతో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నర్సరీ ఎల్‌కెజీ, యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, కోశాధికారి ప్రదీప్‌కుమార్, లయన్ సభ్యులు కందుల అనిల్‌కుమార్, కదారి శ్రీనివాస్, ఎండి.రహీం, కోళ్లరాజు, ఇమ్మడిశెట్టి కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బియ్యం అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

### -జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి

*తరిగొప్పుల, జూన్ 14 (ప్రభాతవార్త) :*



పీడీఎఫ్ బియ్యంను అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి అన్నారు. శుక్రవారం తరిగొప్పుల మండలకేంద్రంలోని బియ్యం నిల్వ ఉంచే కాలనీలు, ఇండ్లలోసోదాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బియ్యాన్ని ఎవరైనా సేకరిస్తే సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా పీడీఎఫ్ బియ్యాన్ని విక్రయించినా లేక కొన్నా అట్టి వారిపై పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండలకేంద్రంలోని 7వ, 10వ రేషన్‌దుకాణాలతో పాటు మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామంలోని 4వ రేషన్ దుకాణాన్ని సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు.

## డీసీసీ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

*తరిగొప్పుల, జూన్ 14 (ప్రభాతవార్త) :*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా డీసీసీ బ్యాంక్ దశాబ్ది డిపాజిట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఇట్టి సదవకాశాన్ని ఖాతాదారులు వినియోగించుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక డీసీసీ బ్యాంక్ ఆవరణలో కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ఖాతాదారులకు పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకంలో అత్యధికంగా రూ.5లక్షల వరకు డిపాజిట్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. నెలవారి త్రైమాసిక వడ్డీ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. 365రోజులకు డిపాజిట్‌పై 8.10వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ చుక్క గణేష్, సీఈవో వెంకటయ్య, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*పాలకుర్తి, జూన్ 14 (ప్రభాతవార్త) :* పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా గౌరవ అధ్యక్షులు పోగు శ్రీనివాస్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల వేణు, బిర్రు సోమేశ్వర్ మాట్లాడుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీల సమస్యలపై కలవగానే వెంటనే పరిష్కారానికి హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఆర్‌ఎంపీ, పీఎంపీలపై దాడులు ఆపుతామని తెలుపడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్‌ఎంపీ, పీఎంపీలు సత్యనారాయణ భార్గవ్, రాంబాబు, సోమన్న, రామ్మూర్తి, శ్రీనివాస్, వెంకన్న, పాషా, మధు, శ్రీనివాస్, నరేష్, సోమనారాయణ, శ్రీకాంత్, ఓంకార్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*తరిగొప్పుల, జూన్ 14 (ప్రభాతవార్త) :*



మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి, టీజేఎస్ ప్రధాన కార్యదర్శి అయిన అక్కరాజుపల్లి గ్రామానికిచెందిన బైరి రమేష్ తండ్రి ఇటీవల మరణించారు. ఈవిషయం తెలుసుకున్న అద్దంకి దయాకర్, సీఎం పీఆర్వో అయోధ్యరెడ్డి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. రెయిన్‌బో యూత్ అధ్యక్షుడు అంకంరాజు, అనుప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్తకు పదేళ్ల జైలుశిక్ష

### - రూ.5వేల జరిమానా

*జనగామ టౌన్, జూన్ 14 (ప్రభాతవార్త) :* భార్యపై హత్యాయత్నం చేసిన భర్తకు జనగామ కోర్టు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సి.విక్రమ్ గురువారం పదేళ్ల జైలుశిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించారు. పోలీసుల కథనం ప్రకారం... రఘునాథపల్లి మండలం జాఫర్‌గూడెంకు చెందిన బత్తుల నర్సయ్యకు నర్మెట మండలం గండిరామారానికి చెందిన రజితతో వివాహం జరిగింది. కాగా, భార్యపై అనుమానం పెంచుకున్న భర్త నర్సయ్య 2022లో రజితపై గొడ్డలితో హత్యాయతనం చేయడంతో పోలీసులు కేసునమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదనలు ముగిసిన అనంతరం గురువారం నిందితుడికి కోర్టు పదిసంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించింది. బాధితురాలు తరుపున వాదనలు వినిపించిన న్యాయవాది పీపీ స్టీఫెన్, సహాయకురాలు శ్రీదేవి, న్యాయవాదులు హర్షం వ్యక్తంచేశారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

*తరిగొప్పుల, జూన్ 14 (ప్రభాతవార్త) :* తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఏర్పాటుచేశారు. ఈసమావేశానికి కొన్నిశాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు. హాజరైన అధికారులు తమ ప్రగతి నివేదికను సభకు విన్నవించాడు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున వైద్యశాఖ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత ఉండకుండా చూడాలని డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డిని కోరారు. అనంతరం గ్రామాలకు సేవలు అందించిన తాజా మాజీ సర్పంచ్‌లను ఎంపీపీ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ ఆగ మిస్బా ఆలం, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీలు భూక్య జూంలాల్, తుపాకుల మంగా, మాజీ సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, బుచ్చిరాజు యాదవ్, బెల్లంరాజు, భూక్యరవి, వీరమ్మ, బాలమణి, పంచాయతీకార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను శాసిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు



...ఉపాధ్యాయ సంఘాల చెప్పుచేతల్లో మగ్గుతున్న ప్రభుత్వ విద్యావ్యవస్థ

..ఎంఈవో,కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు అంటే లెక్కలేని వైనం

,అధికారుల ఆదేశాలు బేఖాతర్,ఇష్టారాజ్యంగా విధులకు హాజరు

..వ్యవస్థ నడిపేది అధికారులా...లేక సంఘాల నేతలా...

..ఆధిపత్యపోరులో నీరుగారుతున్న విద్యావ్యవస్థ

..ఆదమరిచి ఉంటే ఆగమవడం ఖాయమంటున్న విద్యావేత్తలు

..చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

**చింతపల్లి,14జూన్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ అధికారులతో నడుస్తోందా, లేక ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నడుస్తుందా అర్థం కాని పరిస్థితి నెలకొందని జరుగుతున్న పరిణామాలను చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యావ్యవస్థలో తమ గుర్తింపు కోసం ప్రాకులాడుతూ ఉపాధ్యాయ సంఘాలను అడ్డుపెట్టుకుని పాఠశాలలో పిల్లలను గాలికొదిలేసి పచ్చ ఇంకు(గెజిటెడ్) ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలను స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలపడానికి ఏకంగా విధులకు దుమ్మాకొట్టి చెట్టాపట్టాలు వేసుకుంటూ తిరుగుతున్న సంఘటన చింతపల్లి మండలంలో శుక్రవారం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..చింతపల్లి మండలంలో ఇటీవల నిర్వహించిన మల్టీ జోన్ -2 గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలపడానికి మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ పలుకుబడి నిరూపించుకునేందుకు ఎకంగా విధులకు డుమ్మా కొట్టి పాఠశాల విద్యార్థులను గాలికి వదిలేసి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల పాఠశాల చుట్టూ తిరుగుతూ వారికి సత్కారాలు చేస్తున్నారు. మండల ఉపాధ్యాయ సంఘాల ప్రెసిడెంట్‌లే కాకుండా వారితోపాటు వివిధ హోదాలలో ఉన్నవారిని కూడా వెంటబెట్టుకుని పాఠశాల విధులకు ఆటంకం కలిగించి చేసిందేదో ఘనకార్యం అయినట్లు తమ వాట్సప్ స్టేటస్‌లు పెట్టుకుంటూ ప్రెస్ నోట్‌లు సైతం రిలీజ్ చేయడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మండంలో పాఠశాలలను బలోపేతం చేసి విద్యాభివృద్ధిలో చింతపల్లి మండలాన్ని ముందువరుసలో ఉంచేందుకు కృసి చేయాల్సిన ఉపాధ్యాయ సంఘాల నాయకులే కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈవో పర్మిషన్‌లు తీసుకోకుండా ఉపాధ్యాయ సంఘాలే విద్యావ్యస్థను నడుపుతున్నట్లు ఉన్నతాధికారులకు విలువ ఇయ్యకుండా మేమే రాజులం,మేమే మంత్రులం అన్న చందంగా విధులకు హాజరై అటెండెన్స్ వేసుకొని ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యార్థులను పాఠశాలలో అనాథలుగా వదిలేయడం,ఉపాధ్యా సంఘాల నాయకులే ఇలా చేయడం ఏమిటని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో ఉపాధ్యాయులను క్రమశిక్షణలో పెట్టి విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని మండల ప్రజలు,విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు కోరుతున్నారు.

### ఎంఈవో గురువారావు వివరణ:

పాఠశాలలు నడుస్తున్న సమయంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నూతనంగా విధులు చేపట్టిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు శుభాకాంక్షలు తెలపడానికి వెళ్లిన విషయం వాస్తవమే.



విధులకు డుమ్మా కొట్టి ఉపాధ్యాయ సంఘాల నేతలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు శుభాకాంక్షలు తెలియ జేయడం సబబు కాదు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ పద్ధతి మార్చుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటాం.

### ఎబివిపి రాష్ట్ర నాయకులు గోపిచంద్:



చింతపల్లి మండలంలోని పాఠశాలలో బలోపేతం చేయాల్సిన ఉపాధ్యాయ సంఘాల నాయకులే మండల విద్యాశాఖ అధికారికి తెలియకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం సిగ్గు చేటు. మూతబడిన పాఠశాలలు తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందుబాటులోకి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సంఘాలపై చర్యలు తీసుకోవాలి.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం రూ.2 వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ బడిబాటను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఒక లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో సమస్యలపై స్థానికులతో మన దృష్టికి తీసుకువస్తున్నారని, ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎయిమ్స్‌కు వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిసుతన్న విద్యలో నాణ్యతపై ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు వివరించాలని తెలిపారు. ప్రైవేటు టీచర్స్ మాదిరిగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించాలని సూచిం చారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శ్రద్దతో పని చేయాలని కోరారు. ఎడ్యూకేషన్ ఎంప్లాయిమెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయలనే పట్టుదలతో ఉన్నామన్నారు. స్థానిక సమస్యలపై సిఎం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పాటుపడతామన్నారు. ప్రజా ప్రతినిధిగా తొలి సారి ఎన్నికై కొండమడుగుకు వచ్చిన సందర్భంగా పాఠశాలకు రావడం తమ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునిత, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, డిఇఓ నారాయణరెడ్డి, డీఆర్‌డిఓ కృష్ణన్, స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మాజీ సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, మాజీ ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులుగౌడ్ తదితరులున్నారు.



# ఎరువుల దుకాణాల యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

ః ఏవో సరిత



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 14ః** ఎరువుల దుకాణ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని అనుములమండల వ్యవసాయాధికారి సరిత అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎరువుల దుకాణాల్లో స్టాక్ వివరాలను, రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నాణ్యత పరిణామాలను, ధరల విషంలో అక్రమాలకు పాల్పడితే కేసు నమోదు చేసి దుకాణ అనుమతిని రద్దు చేస్తామని హెచ్చరించారు అదే విధంగా కొనుగోలుదారులకు రసీద్‌లను ఇవ్వాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. అమె వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంతర్ రాష్ట్ర సెల్‌ఫోన్ చోరీ చేసిన దొంగల ముఠా అరెస్టు

*చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం స్టేజి వద్ద జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ చోరీ చేసే ముఠా పట్టుబడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మోజిగూడెం స్టేజి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న కారు నెం. ఎపి 28 డిఎల్ 6899ను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. కారులో ప్రయాణిస్తున్న గొర్ల శివ, అంబటి శ్రీను, మేకల క్రాంతిలను అదుపులోకి తీసుకోగా, అమ్మరి గణేష్ పరారిలో ఉన్నారు. వారి వద్ద నుంచి వివిధ ప్రాంతల్లో చోరీ చేసిన 28 మొబైల్స్, రూ.10500ల నగదు, కారును స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడిన ముఠా ఎలాంటి కష్టం చేయకుండా జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో కారులో ప్రయాణిస్తూ రద్దీగా ఉన్న ప్రాంతల్లో ఆర్టీసి బస్సులో ఎక్కి బస్సుల్లోని ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లు చోరీ చేయడం జరుగుతుందని ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. వీరిపై ఉమ్మడి రాష్ట్రంలో పలు ప్రాంతల్లో కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఇదే క్రమంలో ఈ నెల 2వ తేదీన అమ్మోరు గణేస్ కారులో హైద్రాబాద్ నుంచి చౌటుప్పల్ ఆర్టీసి బస్టాండ్ వద్దకు వచ్చి హైద్రాబాద్‌కు పోయే బస్సులో చాలా రద్దీగా ఉన్న దానిలో ఓ వ్యక్తి జేబులో ఉన్న రెడ్మి 13సి ఫోన్‌ను దొంగిలించాడు. ఆ తర్వాత సదరు ఫోన్ నెం. 9912577879 నుంచి ఫోన్ పే ద్వారా వారి అవసరాలకు డబ్బులు వాడుకుంటున్న సమయంలో పోలీసులకు వచ్చిన పిర్యాదు మేరకు కాల్ డేటా ఆదారంగా ఫోన్ లోకేషన్‌ను కనుగొని శుక్రవారం ధర్మోజిగూడెం స్టేజి వద్ద పట్టుబడినట్లు తెలిపారు. అంతర్ రాష్ట్ర సెల్‌ఫోన్ చోరీ ముఠాను పట్టుకున్న పోలీసు సిబ్బందిని అబినందించారు.

# సమీకృత వ్యవసాయం చేయాలి

**నడిగూడెం,జూన్14,ప్రభాతవార్త :** సమీకృత వ్యవసాయం చేపడితే నిత్యం ఆదాయం పొంద వచ్చునని, జిల్లా ఉద్యానవన శాఖాది కారి తీగల నాగయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని సిరిపురం గ్రామంలో ఆదర్శ రైతు వాకికర్ల శేషు కుమార్ సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమీకృత వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు ఈ వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ శిభిరాల ద్వారా సమీకృత వ్యవసాయంపై సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. సిరిపురంలో సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉద్యానవన శాఖాధికారి జగన్, పాల్గొన్నారు.

